విద్యార్థుల నిర్మాణ కార్యక్రమం

శ్రీమన్నారాయణ అగర్వాలా

అనువాదం

మైనేని రామకోటయ్య

పురాణం కుమార రాఘవశాస్త్రి

దేశి కవితామండలి

బెజవాడ :: ఘంటశాల

దేశీ ప్రచురణ
ప్రథమముద్రణ ఫిబ్రవరి '46.

వెల: ఎనిమిది అణాలు.
సరస్వతీ ప్రెస్, బెజవాడ.

సంపాదకులు
బొందలపాటి శకుంతలాదేవి
శివరామకృష్ణ

ప్రవేశిక

భారత స్వాతంత్ర్య సాధనాపథంలో నిర్మాణ కార్యక్రమమునకున్న ప్రాముఖ్యతను గూర్చి అధికంగా నొక్కి వక్కాణించ నవసరంలేదు. గాంధిజీ చెప్పినట్లు "పూర్ణ స్వరాజ్యమును సంపాదించుటకు నిర్మాణకార్యక్రమము సత్యాహింస పూరితమైన మార్గము" జాతిని అధోస్థితినుండి ఊర్ధ్వముఖమునకు తీసికొని పోవుటకై అది ఉద్దేశించబడినది. "రక్తపాతములేని విప్లవము" యొక్క నవ్యాతినవ్యమగు ఎత్తుగడ అది. సాంఘికార్థిక రాజకీయ పునర్నిర్మాణ కళకు గాంధిజీ పెట్టిన విశిష్టమగు భిక్ష అది. దేశములో ప్రజాహిత జీవితంలో గాంధిజీ చురుకుగా అడుగుపెట్టినప్పటినుండి నిర్మాణ కార్యక్రమమే గాంధిజీయొక్క వాస్తవమగు "రాజకీయములు" శాసనసభల కార్యక్రమము జాతికి "విరామసంధి"గా ఉపయోగపడుతోంది.

ఆర్థిక రాజకీయనైరాశ్యంతో దేశం కలగుండు వడుతున్న సమయంలో, విశ్వాసంతోను అజేయమగు సంకల్ప శక్తితోను నిర్మాణకార్యక్రమమును ఆచరణ యందుంచుటయే నిజమైన శక్తి, స్వాతంత్ర్యము అని గాంధిజీ మరియొకసారి జాతికి జ్ఞాపకం చేయుచున్నారు. రాజకీయ ప్రతిష్ఠంభన పరిష్కారంగాకుండ నిలిచిపోయి నంత మాత్రమున ఆయన నైరాశ్య నిస్పృహలకు హేతువుకాన లేదు. స్వరాజ్యమునకు పునాదియైన నిర్మా

కార్యక్రమమునందే దేశవిమోచనమున్నదని ఆయన తలుస్తారు.

జాతికి యువజనులు స్తంభములవంటివారు. వారి ధైర్యము భావనా శక్తులమీదనే దేశభవిష్యత్తు ఆధారపడియున్నది. జాతీయ పునర్నిర్మాణోద్యమంలో విద్యార్థుల పాత్ర అతి ముఖ్యమైనది. విద్యార్థులకు కావలసినంత శక్తి, ఉత్సాహము సేవా సంకల్పములున్నవి. కాని అనుభవశాలురు పరిణత మనస్కులునగు జాతీయ నాయకులనుండి సరియైన ఆదేశం వారికి కావలసియున్నది దేశములోని అన్నిమూలలనుండి విద్యార్థులు పాఠశాల జీవితంలో తాము చేయవలసిన వివిధములగు నిర్మాణ కార్యక్రమములనుగూర్చి సలహా ఇవ్వవలసినదిగా గాంధిజీని కోరుతున్నారు. అప్పుడప్పుడు పత్రికలలో గాంధిజీ యొక్క ఆదేశములు ప్రచురింపబడుచున్నవి. అందువల్ల పదునాల్గు అంశములతో కూడిన నిర్మాణ కార్యక్రమ మొకదానిని తయారుచేయ సాహసించాను. ఆమోదానికై దానిని గాంధిజీకి చూపించాను. కొలది మార్పులు చేసి ఆయన దానిని ఆమోదించారు. చతుర్దశాంశ పూరితమగు నీనిర్మాణ ప్రణాళికను అప్పుడు పత్రికలలో ప్రచురించాను. దేశంలోని యువజనులు తమ శక్తిని నిర్మాణాయుతంగా ఫలప్రదంగా వినియోగిస్తారనే వుద్దేశ్యంతో నేనీపని చేశాను. అదృష్టవశాత్తు, ఈకార్యక్రమము విద్యార్థిలోకము యొక్క దృష్టిని బహుళంగా ఆకర్షించింది. అందువల్ల నేనుత్సాహపూరితుడనై ఆపదునాల్గు అంశములను విశదీకరిస్తూ

ఆచరణకై వివరములతో కూడిన సూచనలు చేస్తు న్నాను. అప్రయత్న ఫలితమేయీచిన్ని పొత్తము. చదువులకు భంగంలేకుండా తమ విశ్రాంతి సమయంలో విద్యార్థులు ఈకార్య క్రమాన్నంతా అమలులో పెట్టవచ్చు.

పౌరులుగా వారు వికసించినప్పుడు ఈశిక్షణవారికెంతో ఉపయోగపడుతుంది.

తమ మాతృదేశానికి సేవచేదామనే వాంఛ గల నా చిన్ని స్నేహితులకు యీపుస్తకం కొంత ఉపకరిస్తుందని నేను భావిస్తున్నాను.

—శ్రీమన్నారాయణ అగర్‌వాలా

---

1 స్వాతంత్ర్య వాంఛ

స్వరాజ్యంయొక్క ఆవశ్యకతను గాఢంగాగుర్తించనివారు ఈఅభాగ్యదేశంలో యింకను అనేకమంది కలరు. భారతస్వాతంత్ర్యోద్యమమందు వారు వాచా ప్రశంసించుటలోనే తృప్తి గాంచెదరు. విదేశ దాస్యము నుండి విముక్తికై వారు వేదన చెందరు. ఇది సరిపోదు, స్వాతంత్ర్యావశ్యకతను మనము ప్రగాఢంగా గుర్తించకపోతే మనముస్వరాజ్యార్హులము కాము. ఈదేశములోని 40 కోట్లజనులు స్వీయ మాతృదేశ పరిత్రాణావశ్యకత

ను వాస్తవముగా గుర్తించిన రోజున భూతలముమీద ఏశక్తియు వారి మార్గమునకు అడ్డు రా సాహసించదు.

రసవంతమై భావస్ఫోరకమైన ఒకానొక కథ నాకు జ్ఞాపకమొస్తున్నది. ఒకకుర్రవాడు ఒక ఋషి వద్దకు వెళ్ళి ఆయనను ఇల్లా అడిగినాడు "అయ్యా, నేను ముక్తిని ఎలా చేరుకుందును?"

ఆఋషి కొంతసేపు నిదానించి ఆకుర్రవానిని పరిసర ప్రాంతంలో వున్న నదికి తనతోపాటు రమ్మన్నాడు. ఆప్రవాహములో స్నానము చేయమని అడిగాడు. అతడావిధంగా చేయగా స్వామి ఆకుర్రవాని తలను నీటిలో నుంచి పైకి రాకుండా అదిమిపట్టినాడు కొన్నిక్షణములైన తరువాత ఆకుర్రవాడు బాధపడి తలకాయను పైకి నెత్తుటకు తన శక్తినంతా ఉపయోగించాడు ఆఋషి తన ఒత్తిడిని కొంచెము తగ్గించినాడు ఆకుర్రవాడు విభ్రాంతుడై ఆయన ఎదుట నిలుచుండగా స్వామి చిరునవ్వు నవ్వి ఇలా అన్నాడు "ప్రియమానవుడా స్వచ్ఛందమగు గాలిని పీల్చుటకై నీటిలోనుంచి తలకాయను పైకి ఎత్తుటకు ఎంతబాధపడినావో ముక్తికైనీవంత బాధపడినప్పుడే నీవు దానిని పొందగలవు"

రాజకీయ స్వాతంత్ర్య విషయంకూడా అంతే. విద్యార్థులు జాతియొక్క ఆశారేఖలు. భారతస్వాతంత్ర్యం యొక్క అత్యావశ్యకతను వారు ప్రథమమున గుర్తించాలి. అది లేకపోతే జీవితము అర్థరహితము. రేయిని దివము అనుసరించునట్లు మిగతాదంతా దానంతట కదే సిద్ధిస్తుంది.

స్వరాజ్యంకోసం విద్యార్థులు పట్టుదలతో పని చేసేటప్పుడు అహింస అనేది ఒక అవసరవిధానమేకాక మతధర్మముకూడనై యున్నదని ఒకనియమముకూడ విస్మరించరాదు. "దెబ్బకు దెబ్బ" సూత్రం తొందరగా అర్థమవుతుంది. అది మనల నెక్కువదూరం తీసికొని పోలేదు. దౌర్జన్యం మరింత రక్తపాతంతో కూడిన దౌర్జన్యాన్ని ప్రేరేపిస్తుంది. ఈవిషమఘటనాచక్రం ప్రళయాంతం వరకు పరిభ్రమిస్తూవుంటుంది. పశుబలం యొక్క నిష్ప్రయోజకత్వానికి నేటి యుద్ధం ప్రబల నిదర్శనం. పశుబలం కన్న అహింసయే ఉత్తమమయినదని విద్యార్థులు మనసునందుంచు కోవలయును. ఓర్పుతోను, పట్టుదలతోను, వారు అహింసా విధానమును అవగతంచేసికోవాలి. అహింసాయోధుని శిక్షణకు సులభమార్గాలు లేవు. అహింసలో రహస్యానికి తావు లేదు. విద్యార్థుల చర్యలన్నియు బహిరంగంగాను, నిందకు దూరంగాను వుండవలెను. అహింస భయము నెరుగదు. యువకులందు ధైర్యవంతులుగాను శౌర్యవంతులుగాను వుండవలెను. ధీరులయొక్క అహింసను విద్యార్థులు అలవరచుకోవాలిగాని పిరికితనమునకు పర్యాయపదమైన బలహీనుల అహింసను వారలవరచుకోగూడదు.

మాతృదేశస్వాతంత్ర్యము యెడల వారికున్న ప్రగాఢమగు కాంక్షలో, విద్యార్థులు పార్టీ రాజకీయాలలో నిమగ్నులు కాగూడదు. విద్యార్థులు రాజకీయాలలో చురుకుగా పాల్గొనవచ్చునా లేదా అనే విషయం చాలా సంవత్సరాలనుంచి కూలంకషంగా చర్చించబడు

తోంది. దీనికి జవాబు చాలా చిన్నదిగా వుంటుంది. విద్యార్థులు రాజకీయములందు ప్రగాఢమగు అభినివేశ ముకల్గి యుండవలెను. దేశాన్ని ఎదుర్కొనే వివిధసమస్యలను వారు జాగ్రత్తగా పఠించాలి. జాతిని నిర్మాణంచేసే ఉద్యమములందుకూడ వారు మగ్నులు కావాలి. అంతేగాని ఎలాంటి పక్షరాజకీయాలలోను వారు పాల్గొనకూడదు ఏరాజకీయ పక్షంతోను వారు సాహచర్యం పెట్టుకోగూడదు. వారు విద్యార్థి దశలో నుండగా దాని ఎన్నికలతోకూడా ఎలాంటి సంబంధం పెట్టుకోగూడదు వివిధ రాజకీయ పక్షాల దృక్పథాలను వారర్థం చేసికోవడానికి బాగా ప్రయత్నించి నిర్భయంగాను నిర్మాణాత్మకంగాను ఆలోచించడం అభివృద్ధి చేసికోవాలి. భావదాస్యము పరమ నికృష్టమైన దాస్యం. శాస్త్రీయమయిన స్వతంత్రమయిన ఆలోచనను అభివృద్ధి పరచని విద్యావిధానం లేనిదే యదార్థమయిన ప్రజాస్వామికం అసంభవం.

చతుర్దశాంశ సమన్వితమగు నిర్మాణ కార్యక్రమమును ప్రచురించి నప్పటినుండి దేశంలోని చాలా ప్రాంతాలనుండి అనేకమంది విద్యార్థులు "పక్ష రాజకీయాలకు వెలుపల వుండాలి" అనే అంశాన్ని వివరించవలసిందని నన్ను అడుగుతున్నారు. ఈవిషయాన్నే నేను గాంధిజీతో యిటీవల చర్చించాను. భారతజాతీయ కాంగ్రెసుతో సహా ఏరాజకీయ పార్టీలోను విద్యార్థులు సభ్యులుగా వుండ గూడదని ఆయన స్పష్టంగా చెప్పాడు. కాంగ్రెసును కేవలం రాజకీయ కక్ష మాత్రమే గాద

నుట వాస్తవమే. గత అరవై సంవత్సరాలనుండి భారత స్వాతంత్ర్యం కోసం మహా వేగంతో పోట్లాడే జాతీయ సంస్థ అది యొక్కటియే అయినప్పటికీ, విద్యార్థులు కాంగ్రెసులో నాల్గణాల సభ్యులుగా చేర నవసరంలేదు. కాంగ్రెసు కాంగ్రెసేతర పక్షములయొక్క ఆశయాలను వారు నిష్పాగగా, నిర్భయంగా జాగ్రత్తగా పఠించాలి. కాంగ్రెసు గొప్పసంస్థయే యైనచో విద్యార్థులు తమ విద్యార్థి దశ అనంతరం దానిలో చేరవచ్చును. విద్యార్థులుగా వున్నప్పుడు వారన్వేషకులుగా వుండాలి గాని రాజకీయవేత్తల భూమికదాల్చకూడదు. దేశం తగల బడుతూవుంటే వారు చిన్న "జీరోల"వలెవుండాలని దీని భావంకాదు. భారతదేశాన్ని ఎదుర్కొనే అన్ని సమస్యలతో వారు సన్నిహిత పరిచయ మేర్పరుచుకోవాలి. దేశంయొక్క ఉజ్జ్వల భవిష్యత్తులో వారికి నిండు విశ్వాసముండాలి. జాతికి క్లిష్ట పరిస్థితు లేర్పడినప్పుడు వారత్యధిక త్యాగాలు చేయడానికి సిద్ధపడి వుండాలి.

---

2 ఐక్యత, క్రమశిక్షణ

పరస్పర స్పర్థలతో విద్యార్థులు వారి శక్తులను వ్యర్థంచేయరాదు. సంయుక్త ప్రతిఘటనా శక్తినివారు ప్రదర్శించాలి. ప్రస్తుతం రెండు అఖిలభారత విద్యార్థి సంస్థలున్నవనే విషయం నాకు తెలుసు (1) విద్యార్థి ఫెడరేషన్ (2) విద్యార్థి కాంగ్రెసు. విద్యార్థి ఫెడ

రేషన్ కమ్యూనిష్టులచే నడపబడుచున్నది. విద్యార్థి కాంగ్రెస్ ఇటీవలనే స్థాపించబడి కాంగ్రెసు సేవకులచే నడపబడు చున్నది. విద్యార్థులు చురుకుగా రాజయాలల్లో పాల్గొనగూడదని గాంధిజీ స్పష్టంగా అభిప్రాయ పడు తున్నప్పటికీ, విద్యార్థులంతా త్రివర్ణపతాక చుట్టూ జేరి తాను ప్రతిపాదించిన నిర్మాణ కార్యక్రమాన్ని అమలు లో పెట్టవలసిందని ఆయన కోరుతున్నాడు. అందువల్ల సాధ్యమయినచోట్ల యీ రెండు సంస్థలు కలసిపనిచేయాలి ఇది సాధ్యంకానిచోట విద్యార్థికాంగ్రెస్, ఫెడరేషన్లు తమకభిమతమయిన జాతీయసేవా కార్యక్రమములను అమలునందుంచవచ్చును. పరస్పర విద్వేషం దూష ణలను ఈరెండు సంస్థలవారు విసర్జించాలి.

ఐక్యతతో పాటు క్రమశిక్షణకూడ ముఖ్య మయినది. ప్రస్తుతం విద్యార్థుల జీవితాలలో తగినంత క్రమశిక్షణ లేదని చెప్పడానికి నేను చాలా విచా రిస్తున్నాను. పైనించి విధించబడే యంత్రిక క్రమ శిక్షణలో నాకు విశ్వాసం లేదు. అందువల్ల వ్యక్తి త్వానికి భంగంకల్గుతుంది. బెర్ట్రెండుగారు చెప్పినట్లు గా "వెలుపలి వత్తిడివల్ల తెచ్చిపెట్టుకోనేది నిజమయిన క్రమశిక్షణకాదు. వాంఛనీయమయిన లేక తద్వ్యతిరేక మయిన చర్యలను ఐచ్ఛికంగా చేయించు మానసిక ప్రవృత్తులందు చక్కని క్రమశిక్షణ యిమిడియున్నది."

ఈసందర్భంలో కాలక్రమానుకణికం ముఖ్యమ యినది. కాలముయొక్క విలువను గుర్తించలేనిజాతి

స్వరాజ్యంకోసం విద్యార్థులు పట్టుదలతో పని చేసేటప్పుడు అహింస అనేది ఒక అవసరవిధానమేకాక మతధర్మముకూడనై యున్నదని ఒకనిముసముకూడ విస్మరించరాదు. "దెబ్బకు దెబ్బ" మాత్రం తొందరగా అర్థమవుతుంది. అది మనల నెక్కువదూరం తీసికొని పోలేదు. దౌర్జన్యం మరింత రక్తపాతంతో కూడిన దౌర్జన్యాన్ని ప్రేరేపిస్తుంది. ఈవిషమఘటనాచక్రం ప్రళయాంతం వరకు పరిభ్రమిస్తూవుంటుంది. పశుబలం యొక్క నిష్ప్రయోజకత్వానికి నేటి యుద్ధం ప్రబల నిదర్శనం. పశుబలం కన్న అహింసయే ఉత్తమమయిన దని విద్యార్థులు మనసునందుంచు కొనవలయును. ఓర్పుతోను, పట్టుదలతోను, వారు అహింసా విధానమును అవగతంచేసికోవాలి. అహింసాయోధుని శిక్షణకు సులభమార్గాలు లేవు. అహింసలో రహస్యానికి తావు లేదు. విద్యార్థుల చర్యలన్నియు బహిరంగంగాను, నిందకు దూరంగాను వుండవలెను. అహింస భయము నెరుగదు. యువకులందు ధైర్యవంతులుగాను శౌర్యవంతులుగాను వుండవలెను. ధీరులయొక్క అహింసను విద్యార్థులు అలవరచుకోవాలిగాని పిరికితనమునకు పర్యాయపదమైన బలహీనుల అహింసను వారలవరచుకోగూడదు.

మాతృదేశస్వాతంత్ర్యము యెడల వారికున్న ప్రగాఢమగు కాంక్షలో, విద్యార్థులు పార్టీ రాజకీయాలలో నిమగ్నులు కాగూడదు. విద్యార్థులు రాజకీయాలలో చురుకుగా పాల్గొన వచ్చునా లేదా అనే విషయం చాలా సంవత్సరాలనుంచి కూలంకషంగా చర్చించబడు

తోంది. దీనికి జవాబు చాలా చిన్నదిగా వుంటుంది. విద్యార్థులు రాజకీయములందు ప్రగాఢమగు అభినివేశ ముకల్గి యుండ వలెను. దేశాన్ని ఎదుర్కొనే వివిధసమస్యలను వారు జాగ్రత్తగా పఠించాలి. జాతిని నిర్మాణంచేసే ఉద్యమములందుకూడ వారు మగ్నులు కావాలి. అంతేగాని ఎలాంటి పక్షరాజకీయాలలోను వారు పాల్గొనకూడదు. ఏరాజకీయ పక్షంతోను వారు సాహచర్యం పెట్టుకోగూడదు. వారు విద్యార్థి దశలో నుండగా దాని ఎన్నికలతోగూడా ఎలాంటి సంబంధం పెట్టుకోగూడదు వివిధ రాజకీయ పక్షాల దృక్పథాలను వారర్థం చేసికోవడానికి బాగా ప్రయత్నించి నిర్భయంగాను విమర్శనాత్మకంగాను ఆలోచించడం అభివృద్ధి చేసికోవాలి. భావదాస్యము పరమ నికృష్టమైన దాస్యం. శాస్త్రీయమయిన స్వతంత్రమయిన ఆలోచనను అభివృద్ధి పరచని విద్యావిధానం లేనిదే యదార్థమయిన ప్రజాస్వామికం అసంభవం.

చతుర్దశాంశ సమన్వితమగు నిర్మాణ కార్యక్రమమును ప్రచురించి నప్పటినుంచి దేశంలోని చాలా ప్రాంతాలనుండి అనేకమంది విద్యార్థులు "పక్ష రాజకీయాలకు వెలుపల వుండాలి" అనే అంశాన్ని వివరించవలసిందని నన్ను అడుగుతున్నారు. ఈవిషయాన్నే నేను గాంధిజీతో యిటీవల చర్చించాను. భారతజాతీయ కాంగ్రెసుతో సహా ఏరాజకీయ పార్టీలోను విద్యార్థులు సభ్యులుగా వుండ గూడదని ఆయన స్పష్టంగా చెప్పాడు. కాంగ్రెసును కేవలం రాజకీయ కక్ష మాత్రమే గాద

నుట వాస్తవమే గత అరవై సంవత్సరాలనుండి భారత స్వాతంత్ర్యం కోసం మతావేశంతో పోట్లాడే జాతీయ సంస్థ అది యొక్కటియే అయినప్పటికీ, విద్యార్థులు కాంగ్రెసులో నాల్గణాలు సభ్యులుగా జేర నవసరంలేదు. కాంగ్రెసు కాంగ్రెసేతర పక్షములయొక్క ఆశయాలను వారు నిష్పాంగా, నిశ్చయంగా జాగ్రత్తగా పఠించాలి. కాంగ్రెసు గొప్పసంస్థయే యైనచో విద్యార్థులు తమ విద్యార్థి దశ అనంతరం దానిలో జేరవచ్చును. విద్యార్థులుగా వున్నప్పుడు వారన్వేషకులుగా వుండాలి గాని రాజకీయవేత్తల భూమికదాల్చగూడదు. దేశం తగల బడుతూవుంటే వారు చిన్న "జీరోల"వలెవుండాలని దీని భావంకాదు. భారతదేశాన్ని ఎదుర్కొనే అన్ని సమస్యలతో వారు సన్నిహిత పరిచయ మేర్పరుచుకోవాలి. దేశంయొక్క ఉజ్జ్వల భవిష్యత్తులో వారికి నిండు విశ్వాసముండాలి. జాతికి క్లిష్ట పరిస్థితు లేర్పడినప్పుడు వారత్యధిక త్యాగాలు చేయడానికి సిద్ధపడి వుండాలి.

---

2 ఐక్యత, క్రమశిక్షణ

పరస్పర స్పర్థలతో విద్యార్థులు వారి శక్తులను వ్యర్థంచేయరాదు. సంయుక్త ప్రతిఘటనా శక్తినివారు ప్రదర్శించాలి. ప్రస్తుతం రెండు అఖిలభారత విద్యార్థి సంస్థలున్నవనే విషయం నాకు తెలుసు (1) విద్యార్థి ఫెడరేషన్ (2) విద్యార్థి కాంగ్రెసు. విద్యార్థి ఫెడ

రేషన్ కమ్యూనిష్టులచే నడపబడుచున్నది. విద్యార్థి కాంగ్రెస్ ఇటీవలనే స్థాపించబడి కాంగ్రెసు నేతలచే నడపబడుచున్నది. విద్యార్థులు చురుకుగా రాజకీయాలల్లో పాల్గొనగూడదని గాంధిజీ స్పష్టంగా అభిప్రాయ పడు తున్నప్పటికీ, విద్యార్థులంతా త్రివర్ణపతాకచుట్టూ జేరి తాను ప్రతిపాదించిన నిర్మాణ కార్యక్రమాన్ని అమలు లో పెట్టవలసిందని ఆయన కోరుతున్నాడు. అందువల్ల సాధ్యమయినచోట్ల యీ రెండు సంస్థలు కలిసిపనిచేయాలి ఇది సాధ్యంకానిచోట విద్యార్థికాంగ్రెస్, ఫెడరేషన్లు తమకభిమతమయిన జాతీయసేవా కార్యక్రమములను అమలునందుంచవచ్చును. పరస్పర విద్వేషం దూష ణలను ఈరెండు సంస్థలవారు విసర్జించాలి.

ఐక్యతతో పాటు క్రమశిక్షణకూడ ముఖ్య మయినది. ప్రస్తుతం విద్యార్థుల జీవితాలలో తగినంత క్రమశిక్షణ లేదని చెప్పడానికి నేను చాలా విచా రిస్తున్నాను. పైనించి విధించబడే యంత్రిక క్రమ శిక్షణలో నాకు విశ్వాసంలేదు. అందువల్ల వ్యక్తి త్వానికి భంగంకల్గుతుంది. బెర్ట్రాండుగారు చెప్పినట్లు గా "వెలుపలి వత్తిడివల్ల తెచ్చిపెట్టుకొనేది నిజమయిన క్రమశిక్షణకాదు. వాంఛనీయమయిన లేకతద్వ్యతి రేక మయిన చర్యలను ఐచ్ఛికంగా చేయించు మానసిక ప్రవృత్తులందు చక్కని క్రమశిక్షణ యిమిడియున్నది."

ఈసందర్భంలో కాలక్రమానుకరణీకం ముఖ్యమ యినది. కాలముయొక్క విలువను గుర్తించలేనిజాతీ

గౌరవానికి అనర్హమయినది. వారి కార్యక్రమాలన్నింటిలోను విద్యార్థులు కాలనియమాన్ని అనుసరించాలి.

---

3 ఆరోగ్యంఅంటే శ్రద్ధ

"ఆరోగ్యవంతమయిన దేహంలో ఆరోగ్యకరమయిన మనస్సుంటుంది" అనేది ప్రసిద్ధమయిన గురుజనోక్తి. మనమింకా సరిగా గుర్తించనంత ప్రధానమయినది. సరియైన ఆరోగ్యం శరీరబలం లేని మనిషి తనకుగాని, సమాజానికిగాని ఉపయోగపడడు. అందువల్లనే "ఆరోగ్యమే మహాభాగ్యము" అన్న వాక్యానికి చాలా అర్థంవుండాలి అందువల్ల ఆరోగ్యంకలిగివుండడమనేది పవిత్రమయినది. విద్యార్థులు ప్రభాతకాలమున దేహపరిశ్రమ చేయాలి. నా అనుభవాన్ని బట్టి" సూర్యనమస్కారం" విద్యార్థులకు మంచి దేహపరిశ్రమ అని నేను తెలుస్తున్నాను. శరీరానికంతటికీ అది పరిశ్రమ యిస్తుంది. ఎక్కువ బయట స్థలమవసరంలేదు. ఖర్చు తక్కువ. మా కాలేజిహాస్టళ్ళలో యిది మేము ప్రవేశపెట్టాము. ఫలితాలు ప్రోత్సాకరంగా వున్నాయి.

నేడు పాఠశాలల్లో, కళాశాలల్లో యివ్వబడే దేహపరిశ్రమ తృప్తికరంగా వుందని చెప్పడానికి వీలులేదు. సాయంత్రం చేసే డ్రిల్లు, ఆడేఆటలు కాక విద్యార్థులు ఇంటివదగాని హాస్టలులోగాని రోజూ ఉదయం దేహపరి

శ్రమ చేయాలి. రోజూ పరిశ్రమచేసేటట్లయితే 15 నిమిషాలు సరిపోతుంది చకచకా నడవడం పరుగెత్తడం, యీదడం, గుర్రపుస్వారిచేయడం కుస్తీపట్లు యివన్నీ మంచి దేహపరిశ్రమలు

విద్యాలయాలల్లో తక్కువ సామగ్రితోకూడిన "అఖాడాలు" వుండాలి. దేశీయ ఆటలు పరిశ్రమలు మాత్రమే ప్రోత్సహించబడాలి అవి చౌకగావుంటాయి ఖర్చుతోకూడిన టెన్నిస్, హాకీ, క్రికెట్ వంటి పాశ్చాత్యక్రీడావినోదాలు, భారతదేశంవంటి బీద దేశానికి పనికిరావు. వాలీబాల్ రింగుటెన్నిస్ లాంటి ఆటలను యీదేశములో బహుళవ్యాప్తి చేయవచ్చు

టీ తాగడం, సిగరెట్లు కాల్చడంలాంటి దురభ్యాసాలకు విద్యార్థు లెక్కువగా నేడు లోనగుచున్నారు. మద్యపానం చేస్తారు. విద్యార్థులని నేననుకోను ఇది వారిలో వుంటే అది గర్హింపతగింది పల్లెలల్లోకూడ తేనీరుపానం నాగరికతకిందికి దిగడంచూసినప్పుడు నేను చాలా బాధపడతాను. ఈ అలవాటు జాతియొక్క ఆరోగ్యాన్ని నెమ్మదిగా నాశనంచేస్తోంది. తేనీరు ఉద్రేకాన్ని మాత్రమే కల్గిస్తుంది అది శక్తినిచ్చే పదార్థం కాదు. జీర్ణకోశాన్నియావత్తూతల్లకిందులు చేసే విషపదార్థం మది. "పాలు నెక్కువగా త్రాగండి" అనే ప్రచారం చేయుండని విద్యార్థులకు నేను సలహా యిస్తున్నాను. ఆరోగ్యకరమయిన భోజనానికి కావలసిన అన్నిగుణాలు పాలల్లో పుష్కలంగావున్నాయి. రోజుకు ఒక పౌండుపాలు ప్రతివిద్యార్థి తాగాలి.

విద్యార్థులు అతిమాత్రంగా అలవాటైన ధూమపానము దురభ్యాసాల్లోకి మరో దురభ్యాసం. అది ఒక ఫాషన్ గా వారు మొదలెడతారు. చివరకు వారి హృదయకోశాలు చెడిపోతాయి. తల్లిదండ్రులు సంపేడబ్బు దుబారా అవుతుంది. నా యావత్ శక్తినొడ్డి నేను ధూమపాన దురభ్యాసాన్ని ఖండిస్తున్నాను. భారతదేశంలాంటి ఉష్ణదేశంలో ఆరోగ్యానికి చేసే క్షమింపరాని అపరాధమది.

తర్వాత సినిమాలకు చిత్రాల యొక్క విద్యాబోధక విలువను నేను గుర్తించకుండా ఉండలేను. దురదృష్టవశాత్తూ, చాలా ఫిల్ములు విజ్ఞానబోధకంగావుండక, మనలోని పశుప్రవృత్తులను ప్రకోపింపజేసి సామాజిక నైతిక వాతావరణాన్ని అపభ్రంశం చేస్తున్నాయి. వారి కాలాన్ని, ధనాన్ని, ఆరోగ్యాన్ని సినిమాల కోసం వెచ్చించకుండా, ఈత, తోటమాలితనం, విహారాలు, కుస్తీ, పట్టడంలాంటి కార్యములకు వారు వెచ్చించవలసిందని నేను విద్యార్థులకు సలహాయిస్తున్నాను. సాంఘిక సేవచేసే నిమిత్తం పరిసర గ్రామాల కప్పుడప్పుడు నియమంగా వెళ్ళడం చాలా ప్రయోజనకరమైనపని. భారతీయ చిత్రకళ, జానపదనాట్యం, నాటక రచన మొదలైనవి నేర్చుకోవడం కోసం విద్యార్థులు తమ విరామ కాలాన్ని వెచ్చించాలి. యువకులు తమ ఆహారం విషయమై అధికశ్రద్ధ వహించాలి. అది చాలా సత్తువ నిచ్చేదిగానూ, చౌకంగానూ వుండాలి. చేతితో విసరినపిండి, చేతితో దంచిన బియ్యం, ఘనీనూనె మిలుపిండి, పార

బియ్యం, మిల్లుసూనెల కన్న ఎక్కువ విటమిన్లను కలిగియున్నవనే విషయం నేడు నిస్సందేహంగా రుజువయ్యింది. అందుచేత విద్యార్థులు ఆహార శాస్త్రాన్ని పఠించి తమ దైనికాహారం ఆరోగ్యకరంగా వుండేటట్లు చూసుకోవాలి. జిహ్వకు రుచిగావుండే సుగంధ పూర్ణమగు ఆహారాన్ని మాత్రమే వారు తీసుకోగూడదు. “తినే ఆహారాన్నిబట్టి మనిషి పరిణితి చెందుతాడు” అని గాంధీజీఅన్నాడు. “బ్రతకడానికి మాత్రమేతిను; తినడానికిమాత్రం బ్రతకవలదు” అనేదకూడా మంచిసలహాయే. మన బీద దేశంలో అనేకమంది తిండిలేక చచ్చిపోతున్నారు, కాని ఎక్కువగాతిని చచ్చేవారుకూడ వున్నారని మనలో చాలామందికి తెలియదు.

ఆరోగ్యాన్ని అభివృద్ధి చేసికోడానికిగాను విద్యార్థులు నిరాడంబర జీవనం గడపాలి. తమపనులను చాలాభాగం తామేచేసికోవాలి. స్వల్పములైన దేహబాధల నివారణార్థమువారు డాక్టర్ల దగ్గరకు పరుగెత్త కూడదు. డాక్టర్లు “లైసెన్సు గల్గిన హంతకుల”ని బెర్నార్డుషా సరిగ్గాచెప్పాడు. విద్యార్థులు ప్రకృతి చికిత్స విధానాన్ని చదివి తెలిసికొని, మరీ అవసరమైనప్పుడు మాత్రమే వారు మందులువాడాలి. వైద్యశాస్త్రంకూడా వ్యాపార సరళిలోకిదిగింది. పెట్టుబడి, భుక్తస్వత్వాలు వైద్యాన్ని గుత్తకు తీసికోవడం నిజంగా దురదృష్టకరమైన విషయం.

అన్నిటికన్నా బ్రహ్మచర్యం ఆరోగ్యరక్షణకు అవసరం. వీర్యమును జాగ్రత్తగా పదిలపరచనిదే విద్యార్థులు ఆరోగ్యకర దేహాలను కలిగియుండజాలరు. ఇంద్రియ

నిగ్రహము ఇంద్రియలోలత్వముకాదు. ఆరోగ్యానికి ప్రథమ సూత్రం. పాశ్చాత్యవిజ్ఞానికి పరవశులై ఒడలు తెలియక యింద్రియలోలత్వమే పూర్ణజీవనమని యువకులు భ్రమించారు ఇది శుద్ధతప్పని అనుభవం చెబుతోంది. ఎంతతొందరగా యిది మనం తెలిసికొంటే అంతమంచిది. ఇంద్రియ వ్యాపారములను పూర్తిగనిగ్రహించమని నేను సూచించడంలేదు. బ్రహ్మచరను ఆత్మనిగ్రహముల యొక్క విలువను నేనతిశయోక్తులతో నభివర్ణించుట లేదు

గాంధీజీ ఆరోగ్యానికి అధికప్రాముఖ్యత నిస్తాడు. ప్రతిరోజూ మూడుగంట లాయన నడవడానికి, దేహమర్దనకు, స్నానానికి వినియోగిస్తాడు. బహుజాగ్రత్తగా రక్షించవలసిన ధర్మనిధిగా భావిస్తాడాయన తనదేహాన్ని ఆగాఖాను మందిర నిర్బంధావాసంలో ఆయన ఒకే ఒక పుస్తకం వ్రాశాడు. దానిపేరు "ఆరోగ్యసూచిక" తొందరలోనే యీ పుస్తకం ప్రచురింప బడుతుంది. విద్యార్థులంతా దానిని శ్రద్ధగా పఠించవలసిందని నేను సలహా యిస్తున్నాను.

---

4. ఖద్దరు గ్రామపరిశ్రమలు

ఖద్దరు, గ్రామపరిశ్రమలను గూర్చిన గాంధిగారి భావాలు మధ్యయుగాల నాటివని సనాతన ఆర్థికశాస్త్రవేత్తలు తలుస్తున్నారు. రాటుమును పునరుద్ధరించ

టలో ఆయన కాలచక్రాన్ని వెనుకకు త్రిప్పుతున్నాడని వారు భావిస్తారు. గాంధిగారి ఆర్థిక శాస్త్రం అనుష్ఠానయోగ్యం కాదని, స్వప్నతుల్యమని భావించబడిన కాలంగూడా వుంది. ఈ దేశంలోను, యితర దేశాలలోను యిటీవల కలిగిన అనుభవాన్ని బట్టి, ఖద్దరు, యితర గృహపరిశ్రమలం అంతరార్థమునుగూర్చి శ్రద్ధగా పరిశీలించవలసిన అవశ్యకత యేర్పడినది. ప్రొ॥ కోల్ వంటి సుప్రసిద్ధ పాశ్చాత్య ఆర్థికశాస్త్రజ్ఞులు ఖద్దరు పరిశ్రమ విషయమై గాంధీజీ చేసే ప్రచారం ప్రాత పద్ధతులను పునరుద్ధరించ డానికి చేసే ప్రయత్నాలుగాక, భారత గ్రామీణుని జీవన ప్రమాణం హెచ్చించడానికి చేసే సంరంభమని భావిస్తున్నారు. గాంధీయ ప్రణాళిక ప్రథమ భాగంలో ఖద్దరు ఏ విధంగా శాస్త్రీయమైనదో చూపించడానికి నేను ప్రయత్నంచేశాను. అది గాంధీజీ యొక్క ఛాదస్తపు సిద్ధాంతంకాదు. అహింస, అనేది నిరాడంబరత్వం ధర్మము మీద ఆధారపడిన ఒకనూత్న ఆర్థిక సామాజిక వ్యవస్థనది ప్రతిపాదించుచున్నది. ఆర్థిక సంఘజీవదృక్పథముల నుండియేగాక మానసిక శాస్త్రం జీవశాస్త్రం, వ్యవసాయశాస్త్రం, రాజకీయ ప్రజాస్వామికం, నిరుద్యోగం, జాతిసురక్షణ దృక్పథముల నుండి పరిశీలించిన అది వాంఛనీయమే యగుచున్నది. ఖద్దరు, గృహ పరిశ్రమాద్యమముల భావముల విశదీకరించడం యీ చిన్నిపొత్తముల యొక్క ఉద్దేశము నవ విద్యార్థులు యీసమస్యను శాస్త్రీయ దృక్పథంతో పఠించాలని చెబితే సరిపోతుంది, వారా విధంగాచేస్తే

వికేంద్రీకరణ గృహపరిశ్రమల మీద ఆధారపడిన ఒక నూత్న నాగరికత కదిలిస్తున్నామని వారు తెలుసుకుంటారు. గృహపరిశ్రమలే, శాంతి, సౌభాగ్య, రక్షణలను కల్గించే నూత్నశకోదయా రంభం చేయగలవని పాశ్చాత్య తత్వవేత్తలుగూడా యిటీవల భావిస్తున్నారు.

చర్ఖా ఆర్థిక శాస్త్రం నిరాడంబర జీవనం ఉన్నతాలోచనలమీద నాధారపడియున్నది. భౌతిక సుఖముల భోగములమీదనే యధార్థమగు సుఖము ఆధారపడియుండ లేదని అది చెబుతోంది. వైజ్ఞానిక, ఆధ్యాత్మిక విషయముల కన్న భౌతిక ఆర్థిక ప్రాధాన్యమిచ్చు సనాతన పాశ్చాత్య ఆర్థిక విషయములకు శాస్త్రముకన్న నది విభిన్నమయినది. గాంధీజీ యిలా చెబుతున్నారు. “మనస్సు విశ్రాంతి యెరుగని విహంగమువంటిది. ఎక్కువ లభ్యమయిన కొలది అది యింకా యెక్కువ వాటిని వాంఛిస్తుంది. అది తృప్తియనున దెరుగదు” “విషయ సౌఖ్యములలో మన మెంత యెక్కువగా నిమగ్నులమగుదుమో అవి యంత విశృంఖల విహారము సేయును.” సౌఖ్యమనునది ముఖ్యంగా మానసిక స్థితియని మనపూర్వులు భావించారు. అందువల్ల వారు మనలను భోగములనుండి విలాసములనుండి మళ్ళించారు. బాగా ఆలోచించి చేతులతో కాళ్ళతో మనం చేయగలిగినంత చేయాలని వారు చెప్పారు, కరచరముల ఉచితప్రయోగమందే వాస్తవ సౌఖ్యమున్నదని వారు భావించారు. అవసరములను యంత్రములను పెంచినందువల్ల ప్రపంచము తన గమ్యస్థానమువద్దకు ఒక్క అడుగైనను వెళ్ళ

తోందని గాంధిజీ విశ్వసించుటలేదు. "దూరమును కాలమును తగ్గించి పశువాంఛలను హెచ్చించి వాటి తృప్తికై భూతలం యొక్క కొనలకు వెళ్లడంలోగల ఉన్మత్త వాంఛను నేనసహ్యించుకొంటున్నాను" అని గాంధిజీ అన్నాడు. డబ్బుకోసం భౌతిక పదార్థాలకోసం పిచ్చిగా పోటీలు పడటంవల్ల ప్రపంచం రక్తపాతంతో కూడిన యుద్ధాలలోను, నిర్దయతో కూడిన వినాశమనే సుడిగుండంలోను పడిందనేది యదార్థం. అర్థసంగ్రహణమే మనజీవిత పరమార్థమయిపోయినది. కాంచనంకోసం గంగ వెర్రిలెత్తిన మైడాస్ రాజుకథ మనకందరికీ చిరపరిచయమే. దీనినుండి మనమొక గుణపాఠం నేర్చుకోవాలి మానవత్వస్పర్శను కోల్పోయి కాంచనానికి మనం ప్రాధాన్యమివ్వకుండాలంటే యిదిచాలా అవసరం. ఇక నిష్కపటులై ఆరోగ్యవంతులై విజ్ఞానవంతులై నిస్వార్థులైన స్త్రీపురుషులే ఒకజాతికి నిజమగు సంపదగాని అందమయిన వస్త్రాలు అంబరచుంబితసౌధాలు, పెద్ద కర్మాగారాలుగావు. ఈనూత్న జీవనశ్రమానికి ఖద్దరు దారితీస్తుంది.

శ్రమయొక్క పవిత్రతను, హోదాను ఖద్దరు శాస్త్రం నొక్కి చెబుతుంది. శ్రమను తగ్గించుకోడానికి గల ఉపాయాలను వెదకడంలో, జీవయంత్రాలను [మానవదేహాలను] తుప్పుపట్టేటట్లుచేసి వాటిబదులు నిర్జీవ యంత్రాలను వాడుతున్నాము. సెంట్ పాల్ యిలా అన్నాడు "పనిచేయనివాడు భోజనం చెయ్యకూడదు." గీత యిలా చెబుతోంది. "శ్రమచేయకుండా

భూదేవిసారాన్ని అనుభవించేవాడు యీలోకంలో చోరునివంటివాడు." కష్టపడి తనభోజనం తాను చెయ్యాలని" గాంధిజీ అంటున్నారు- "కర్మయే ఆరాధన" "సోమరిపోతు మనస్సు సైతాను కర్మాగారము."

అందరికీ పూర్ణమగు ఉద్యోగం కావాలని ఆధునికార్థిక శాస్త్రజ్ఞులు చెప్పేదాన్నిబట్టి చూచిన, సమగ్రమైన పారిశ్రామిక విధానంగూడ నిరుద్యోగ సమస్యను పరిష్కారం చెయ్యలేదు. పారిశ్రామిక దేశాలైన అమెరికా, ఇంగ్లండులలో నిరుద్యోగం ఎక్కువగావుండి, నిరుద్యోగులంతా ప్రభుత్వం యిచ్చే భత్యాలమీద జీవించాల్సి వస్తోంది. 1939 లో అమెరికాలోని నిరుద్యోగుల సంఖ్య 60 లక్షలకు పైచిలుకు. 1931 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో కనీసం 2 కోట్లమంది నిరుద్యోగులున్నారు. వీరుగాక మిగిలియున్న కొలది గ్రామీణులు అర్ధోద్యోగులో, లేక చాలీచాలని భూములమీదనో జీవిస్తున్నారు. పాశ్చాత్య ప్రమాణాలననుసరించి, ఇండియాలో నూటికి 50 మంది నిరుద్యోగులనియే మనం భావించాలి. ఈదేశంలో 100 కి 90 మంది వ్యవసాయం-దానికి సంబంధించిన వృత్తులలో నున్నారు 100 కి 10 మంది పరిశ్రమలలో నున్నారు. ఇందులో 20 లక్షలమంది మాత్రమే పెద్దపరిశ్రమల్లో పనిచేస్తున్నారు. ఈపరిశ్రమలు అభివృద్ధి అయినప్పటికీ మొత్తం జనాభాలో 100 కి 5 మందికన్న ఎక్కువమందికి పూర్తి పని కల్పించలేవు.

భారతదేశంలో భారత పరిశ్రమలు, పెట్టుబడి దారీ విధానం మీదగాని, సామ్యవాద విధానంమీద గాని, పెట్టబడినప్పటికి నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయజాలవు. అందరికీ పనిఉండాలంటే గ్రామపరిశ్రమల పునరుద్ధరణ అతిప్రధానమైనది. వ్యవసాయానికి సహకారంగా అందరికీ ఉపయోగించే గృహపరిశ్రమ ఖద్దరు. సంవత్సరంలో ఆరుమాసాలు సోమరితనంగా వుండే గ్రామీణుల చేతుల్లోకి దీనివల్ల డబ్బుచేకూరుతుంది.

ఖద్దరు ఉద్యమం చాదస్తం కాదని చెప్పడానికి కొన్ని ఆధారాలుగలవు దానిఅంతరార్థం గాఢమైనది, శాస్త్రీయమైనది. దాని ఆర్థిక విలువనల్లావుంచి, పండిత జవహర్లాలు నెహ్రూ చెప్పినట్లు భారత స్వాతంత్ర్య సాధకుల చిహ్నంగా అది మన యువకులచేత ధరించబడాలి.

విద్యార్థులు నూలు వడకడం అభ్యాసం చేసుకోవాలి. ఎందువల్ల? అని సహజంగా ఒక ప్రశ్నవస్తుంది.

కారణాలివి:—

i నూలువడకడం నిరాడంబర జీవనచిహ్నం.

ii శ్రమశక్తి హోదాను అదివ్యక్త పరుస్తుంది.

iii మానవజీవనంయొక్క ఆర్థిక స్థితినది నొక్కి చెబుతుంది.

iiii మన దుస్తుల వర కైనా మన నదిస్వాయం సంపూర్ణం చేస్తుంది.

v శ్రమజీవులతో అద్వైతభావాన్ని దీనివల్ల మనం సాధించగలము

vi మన మనసులకు ఆరోగ్యాన్నిస్తుంది.

విద్యార్థులు నిత్యం వడకడమేగాకుండా చర్కా, తక్లీ శాస్త్రాలలో పరిశోధనకూడా గావించాలి. శాస్త్ర విద్యార్థులవలె వారు నడికి అమలులో వున్న వడికే సాధనాల నభివృద్ధి పరుస్తానికి ప్రయత్నించాలి

ఇతర గృహపరిశ్రమల ఆర్థిక సౌష్ఠవం గూడ ఖద్దరునే పోలియున్నది. గృహపరిశ్రమలలో తయారైన వానినే విద్యార్థులు సాధ్యమైనంతవరకు వాడాలి. చేతితో విసిరిన పిండి బియ్యం ఘనీనూనె, గర్ మొదలైన వాటిని వారు ప్రయోగించాలి! వారు వీటిని పోషించినందువల్ల తమ ఆరోగ్యం కాపాడటమే గాకుండా బీదలగు గ్రామీణుల ఆర్థిక సహాయం కూడా చేసిన వారగుదురు. చేతికాగితాన్నే విద్యార్థులు సాధ్యమైనంతవరకు వాడాలి. అన్ని జీవనరంగాలలోను వారు గృహపరిశ్రమలనే పోషించే అభ్యాసం చేసికోవాలి ప్రస్తుతం డబ్బు గ్రామాలనుండి పట్టణాలకు పోతున్నది. గ్రామాలకు వర్తక పరిశ్రమలకు కేంద్రాలుగా చేసి యీ ఆర్థిక శోషణను ఆపి వెయ్యాలి.

మిల్లుగుడ్డలు, వస్తువులకన్న ఖద్దరు, గృహపరిశ్రమలల్లో తయారయ్యే వస్తువులు ప్రియములని ప్రజలు చెబుతారు. తమ స్వార్థంకోసం నిర్దాక్షిణ్యంగా సమాజాన్ని దోపిడీచేసే పూంజీపతుల బలిసిన జేబుల్లోకి మిల్లుగుడ్డలు, వస్తువుల కోసం మనం ఖర్చుపెట్టేడబ్బు వెళ్ళుతోందని ఎవరూ గ్రహించడంలేదు. భాగ్యవంతుని మరీ భాగ్యవంతునిగ జేయుటలో విద్యార్థులపైన మనకేమి అభిరుచియున్నది? ఖద్దరు, గృహపరిశ్రమల

కోసం మనం వెచ్చించే డబ్బు మన మాతృభూమిలో అర్థాకలితో కృశిస్తూ అర్ధ దిగంబరులైన వారికి ఉపకరిస్తుంది. కనుక విద్యార్థులు ఖద్దరును గృహపరిశ్రమలలో ఉత్పత్తియైనవాటిని వాడటం విస్మరించకూడదు. దానివల్ల వారు వస్త్రములు మొదలైన జీవితావసరములను తాము తెచ్చుకోనడమే గాకుండా బీదలైన గ్రామీణుల స్వల్పాదాయములను పెంచి వారికి సేవ చేసిన వారగుచున్నారు. గృహపరిశ్రమోత్పత్తుల కొనడం వీలుగానిచోట్ల విద్యార్థులు స్వదేశీవస్తువులను వాడాలి. భారతదేశాన్ని బ్రిటిషు సరుకులతో నింపివేయాలని బ్రిటిషు ప్రభుత్వం బ్రహ్మాండమైన ప్రయత్నాలు చేస్తున్నది. భారతవిపణివీధిని పట్టుకొందామని అమెరికనులుగూడా ప్రయత్నంచేస్తున్నారు. యుద్ధానంతరం యీ విధానం మరింత తీవ్రతరం చేయబడుతుంది. కాబట్టి భారత కొనుగోలుదారులు జాగ్రత్తగా ఆలోచించి వ్యయంచేయాలి "చౌకగా వచ్చే విదేశవస్తువులను కొందామనే వలలో వారు పడితే భారతపరిశ్రమలు సర్వనాశనమౌతాయి. స్వదేశీవస్తువులనే కొని విద్యార్థు లీవిషయంలో అజ్ఞానులగు ప్రజానీకానికి ఆదర్శం చూపించాలని నేను కోరుతాను. భారతదేశంలో ఉత్పత్తిగాని కొన్నివస్తువుల విషయంలో మనం మినహాయింపు చేసికోవచ్చు. అలాంటి మినహాయింపులను చాలావరకు తగ్గించాలి.

---

5 గ్రామ సేవ

శిధిలమై అంధకార మయమైన గ్రామకుటీరములలోనే నిజమైన భారతదేశమున్నది. మన జనాభాలో 90% గ్రామములందు నివసించుచున్నారు. కనుక ఏజాతీయ పునర్నిర్మాణ కార్యక్రమమయినా గ్రామ సౌభాగ్యావసరములకు సంబంధించినదయి యుండవలెను. జాతీయ సేవ అనేది అస్పష్టమయిన భావంగావుండకూడదు. భారతజాతి ఎక్కువగ గ్రామాలలో వుండటంచేత జాతీయసేవ అనే పదానికి అర్థం గ్రామీణసేవ అని.

విద్యార్థులు వారికేవిధంగా సేవచేయగలరు? వారి సమయంలో కొంత భాగం మాత్రమే వారు గ్రామసేవ చేయగలరనేది సువిదితం. వారిస్థానిక పాఠశాలలతోను, కళాశాలలోను గ్రామసేవా సంఘాలు స్థాపించడంతో వారీపని ప్రారంభించాలి. నాప్రేరణతో మాకళాశాలలోని విద్యార్థులు యిలాంటి సంఘం నొకదాన్ని స్థాపించారు. అది పరిసర గ్రామాల్లోమంచి పనికొనసాగిస్తోంది. వార్ధాతాలూకాలోని గ్రామాల యొక్క ఆర్థిక సామాజిక స్థితినిగూర్చి ఆచార్యబంగీ గారి నాయకత్వం క్రింద యీసంఘసభ్యులు పరిశీలన ప్రారంభించారు. పరుపులు వీపుమీద కట్టుకొని వారు గ్రామ గ్రామానికి కాలినడకమీద వెళ్ళేవారు. వారు స్వయంపాకం చేసుకునేవారు. సేవకుల సహాయం

లేకుండా తమ పనిని తామే చేసుకునేవారు. ఇట్టి గ్రామ పరిశీలనా కార్యం విద్యార్థులకు నూతనానుభవం చేకూర్చింది. వారి పాఠ్యగ్రంథాలలో చదవలేని అనేక అద్భుత విషయాలు నేర్చుకొన్నారు. ఈపనివారి చదువులను అనుష్ఠానయోగ్యమగు పంథాలో పెట్టినది. సంఘ జీవితము యొక్క యదార్థ పరిస్థితులను వారర్థంచేసుకునేలా చేసింది.

షుమారు అరడజను గ్రామాల్లో యీసంఘము నిజమయిన సాంఘిక కార్యక్రమం ప్రారంభించింది. విద్యార్థులు ముందు ఆగ్రామాల్లో పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల విషయమయి ప్రతి సాయంత్రము కళాశాల విద్యార్థులదళ మొకటి ఒక్కొక్క గ్రామం వెళ్ళేది. గ్రామం లోని పిల్లల కులాసా కొరకు జాతీయములగు ఆటలను వారు ఏర్పాటు చేసేవారు. క్రీడావినోదానంతరము వారందరు కలసి జాతీయ గీతాలుపాడేవారు, గ్రామం లోని పోలీసు ఉద్యోగస్థులు మొదట అనుమానించి సాయంత్రపు కార్యక్రమానికి విఘాతం కల్గించడానికి ప్రయత్నించేచారు. కాని వారు తొందరలోనే స్నేహ భావ పూరితులయ్యారని రెండుమాసాలు గడచిన తరువాత కళాశాల ఆటస్థలములందు అంతర్గ్రామ పోటీపందాలు జరిపేవారు. ఈపనివల్ల గ్రామంలోని పిల్లలకు మంచి అభిరుచి కల్గడమే కాక అనేకమంది కాలేజి విద్యార్థులుకూడ గ్రామసేవా సంఘంలో చేరారు. ఈఆటల తోపాటు గ్రామంలోని పిల్లలకు ఆరోగ్యం, భ్రాతృత్వం క్రమశిక్షణ మొదలగు విషయాలు బోధించబడ్డాయి,

గ్రామంలోని పెద్దలకు వైద్య సహాయంచేయ బడింది. చౌకగాఉండే ఆయుర్వేద మందులు వారికి పంచిపెట్టబడ్డాయి. యీ సేవాసంఘ సభ్యులే కొన్ని ఆయుర్వేద మందులు తయారుచేసారు. ప్రకృతిచికిత్స పారిశుధ్యమును గురించిన భావాలు ప్రచారంచేసారు. తమ పిల్లలఎడ శ్రద్ధతీసుకునే సరికి పెద్దలుకూడ యీ సంఘమువారు చేసే మానవ కారుణ్య కార్యము ఎడల ఆకర్షింపబడి, యీసంఘమువారు కొనసాగించే పున ర్నిర్మాణ కార్యక్రమానికి చేయూతను క్రమంగా యివ్వ మొదలిడినారు. విద్యార్థులుచేసే గ్రామ పారి శుధ్యపు పనియందు పెద్దలు సాయంచేయ మొదలిడారు ప్రయోజన విద్యాప్రచారం కోసం భజనమండలులు మొదలుపెట్టారు.

కేవలము అక్షర ప్రచారము చాలదు. అది ఒక సాధనం కాని, సిద్ధి మాత్రంకాదు. ప్రయోజన విద్య ధర్మము ప్రజలయొక్క ఆర్థిక వైజ్ఞానిక స్థాయిలను హెచ్చించటాన్కి వుపయోగపడాలి. కాని చదువను, వ్రాయను, లెక్క కట్టను నేర్పుటకు మాత్రమే కాదు. ఒక మనిషియొక్క అభిరుచులు నిశితంగావున్నపుడే అతను బాగా నేర్చుకుంటాడు. అందువలన ఆర్థిక విష యాల్నుంచి ప్రారంభించుటకు మంచి బోధనక్రమము సహకార పద్ధతిమీద కుటీర పరిశ్రముల వ్యవస్తీకరణ ద్వారా ప్రయోజకులకు విద్యాబోధ చేయబడాలి. అలాంటి వుపయోగకరమయిన ఆర్థిక కార్యక్రమం ద్వారా వీరు జ్ఞానోపార్జన చేసినటయితే అది

... ... చాలాలాభంగా వుంటుంది. ప్రయోజనకరమయిన ఆయావిషయాల్ని గూర్చి, అభిరుచిగా వుండే కరపత్రాలను చవుకగా వారి కందజేయాలి. అప్పుడు వీరుస్వచ్ఛందంగా చదువను వ్రాయను లెక్కగట్టను నేర్చుకుంటారు. క్రమంగా ఆరోగ్యం, పారిశుద్ధ్యం పౌరసత్వపు హక్కులు, సమిష్టి ప్రయత్నాలను గురించిన, సంయక్ పరిజ్ఞానాన్ని వారుపొందుతారు. స్వదేశీ నాట్యాభినయసాహిత్య సంగీతకళాపునరుద్ధరణ, వయోజన విద్యా క్రమంలో ఒకభాగంగా వుండాలి.

ఈ వయోజన విద్యా కార్యంలో పాఠశాలలోని కళాశాలలోని బాలికలుకూడా ప్రముఖ పాత్రవహించగలరు. నాజూకు దుస్తులు వేసుకుని సీతాకోక చిలుకల లాగా తయారయ్యేదాని కన్నావారు యీ విధంగా గ్రామాలలోని స్త్రీలకొరకు విద్యా విజ్ఞాన జ్యోతుల తీసుకు పోగలరు. ఏ నిర్మాణకార్యక్రమమయినా దృఢతరంగా, చిరస్థాయిగా వుండాలంటే జాతికి మాతలయిన స్త్రీలవద్ద కదివెళ్ళ వలయును. స్త్రీల సహాకారం లేనిదే మనంచేసినది వ్యర్థమవుతుంది. కస్తూరిభాయి జాతీయస్మారకనిధి సంఘమువారు సూచించిన గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని బాలికలు అర్థం చేసుకొని ఆచరించాలి. గ్రామోద్ధరణ కార్యంలో చురుకుగా పాలు తీసుకొని మాతృభూమికి ప్రయోజన పౌరులుగా వారు తయారవ్వాలి.

మా కళాశాలలోని గ్రామ సంఘము వారు తయారు చేసిన ప్రశ్నావళిని విద్యార్థుల వుపయోగం కొరకు యీ పుస్తకం చివర యిచ్చాను.

---

6 రాష్ట్ర భాషాభ్యసనము

అంతర్ రాష్ట్రీయ వ్యవహార నిర్వాహణ కోసం మన దేశానికి ఒక రాష్ట్ర భాష అవుసరం. ఈ సామాన్య భాష ఆంగ్లమయి యుండకూడదనే విషయము సుస్పష్టం. గత శతాబ్దమునుండి ఆంగ్లభాష నేర్పబడుతున్నప్పటికి మన దేశంలో నూటికి ఒకరుమాత్రమే నేర్చుకోగల్గారు. కాని ఆంగ్లము ఎడల మన కున్న వింతయైన అభిమానాన్ని పురస్కరించుకొని యీ దేశంలో ఒక విచిత్రమయిన పరిస్థితి ఏర్పడింది. ఎంత తప్పుడు తడకలుగా వున్నా మనలో మనము యింగ్లీషులోనే మాట్లాడు కోవటం నేర్చుకున్నాము. నేను యింగ్లండులో వున్నప్పుడు నన్ను ఒక యింగ్లీషు స్త్రీ యిలా అడిగింది. “మీకొక రాష్ట్ర భాష లేదా?” “ఎందుకు లేదని నేజవాబిచ్చాను” “అలా అయితే హిందూ దేశీయులు ఒకరికొకరుతో ఇంగ్లీషులో ఎందుకు మాట్లాడు కుంటారని” ఆమె నన్ను ప్రశ్నించింది సరియైన సమాధాన మివ్వలేక సిగ్గున తలకాయవంచు కోవలసివచ్చింది మనపరస్పరసంభాషణల్లో వుపయోగించే యింగ్లీషుభాష చూచి ఏయింగ్లీషు పెద్దమనిషీ

మనను మెచ్చుకోజాలడని నా యింగ్లండు అనుభవంలో తేలింది. మనకొక దేశీయమైన సామాన్యభాష లేనందుకు అతను చాల అసహ్యించుకుంటాడు. ఇంగ్లీషు భాష ఎడల వ్యామోహాన్ని మనమెంత తొందరగా తగ్గించుకుంటే మనకు, మానజాతికి అంతమంచిది.

మనరాష్ట్ర భాషఒక స్వదేశీ భాష అయివుండాలి. మన అంతర్గత భాష వ్రకటనకు ఒక విదేశీ భాష ఎప్పుడూ వుపయోగ పడజాలదు. 1925లో కాన్పూరులో జరిగిన భారతజాతీయ మహాసభవారు మన రాష్ట్ర భాషను హిందూస్థానీ అని పిల్చారు. ఉత్తరహిందూ దేశమందలి గ్రామాల్లోని హిందువులు మహమ్మదీయులు అర్థంచేసుకనివాడుకనే భాష అది. దేవనాగరి, పర్షి లిపులలో అది వ్రాయబడుతుంది. హిందీ, వుర్దూ రెండూ దీని సాహిత్య శైలులు. అందువలననే గాంధిజీ రెండూ శైలులలోను, రెండు లిపులలోను హిందూస్తానీ నేర్చుకోవాలని నొక్కి చెవుతున్నారు.

దురదృష్టవశాత్తు మనదేశంలో యీరాష్ట్రభాష సమశ్య వివాదాస్పదమయింది. సాంఘికమయిన రంగును కూడా దాల్చింది. హిందువులుహిందీ, మహమ్మదీయులు వుర్దూ కావాలంటారు హిందీని మరింత సంస్కృత భూయిష్టం చెయ్యాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయి వుర్దూను మరింత పర్షియ మయం చెయ్యాలనే ప్రయత్నం జరుగుతూంది. ఈరెంటిమధ్య కల అభావాన్ని దాటాలంటే హిందీ వుర్దూ శైలుల రెంటిని సులభీకృతం చెయ్యవలసిన అవసరంవుంది. ప్రజాసౌఖ్యమే

మన ఆదర్శమయినచో భాషలు సులభం చెయ్యబడాలి సమాజభూయిష్టమయిన భాషను ప్రజానీకం రద్దుచేసు కోరాదు.

హిందీ వుర్దూలు సులభంచేయబడినచో హిందూ స్తాని భాష పరిమితి చెందుతుంది. హిందీ వుర్దూలలో వున్న సులభమయిన పదాలన్నీ యిందులో వుంటవి. ఇతర దేశీయ భాషలలోవున్న సులభపదాలుకూడా యిందులో వుంటవి. హిందూస్థానీ అనేది సరళంగా పరి ణాం చెందాలి. కృత్రిమమయిన మిశ్రమాన్ని దేశం మీద రుద్దలేము. హిందూస్థానీ వుద్యమాన్నిచూచి హిందీ, వుర్దు రచయితలెవరు అవమానపడకూడదు. మనలోవున్న విభేదాలను తగ్గించుకొని రాష్ట్ర భాషా ప్రచారంకోసం మనం వుత్సాహంతో పనిచేయవలసిన కాలం వచ్చింది. హిందీ వుర్దూ రచయితలు పరస్పర తగాయిలదాకు నిమగ్నులయినచో ఆంగ్లభాషను ప్రస్తుత స్థితినుండి వూడకొట్టడం చాల కష్టసాధ్యమవుతుంది.

అనారోగ్య కరమయిన భాషావిషయక వివాదు లలో విద్యార్థులు పాల్గొనడం తగదు. హిందూస్థానీ భాషను రెండు శైలులలోను కాదు, లిపులలోను వారు నేర్చుకోవడం ప్రారంభించాలి. ఆంగ్లభాషఎడల తమకు గల్గిన అసహజాభిమానాన్ని వారు తగ్గించుకోవాలి. వివిధ భాషాప్రాంతాల్లో వారు తిరుగుతున్నపుడు హిందూస్థానీలో మాట్లాడ్డం ఒక నియమంగా చేసుకో వాలి. వార్థాలోవున్న హిందూస్తానీ ప్రచారసభ కార్య దర్శితో వీరు సంబంధముంచుకొని యీ రాష్ట్రభాషను

తొందరలో నేర్చుకోడానికి ఒకరితో ఒకరు పోటీపడాలి వారే భాషను తమకు తామే నేర్చుకునే పూరుకుండ రాదు వారితరులకు కూడ సాధ్యమయినంత వరకు నేర్పాలి. దేశంలో ఐకమత్యాన్ని, భాతృత్వాన్ని హిందూస్తానీ ప్రచారం అభివృద్ధిచేస్తుంది. అఖిలభారత సమావేశాలు ఒక స్వదేశభాషలో జరుపబడి మనల గాఢంగా వున్న అభిప్రాయాల్ని వెలిబుచ్చడానికి తోడ్పడుతుంది.

---

7 మాతృభాషాభిమానం

మనమంతా రాష్ట్రభాష నేర్చుకొనవలెనంటే మాతృభాషలను మరచిపోవలెనని అర్థంకాదు. ఒకవంక ఏకభాషా ప్రచారము చేస్తూకూడా దేశభాషలు కుంటు పడకండా చూడవలసిన బాధ్యత హిందూస్థానీ ఉద్యమ సంచాలకులపై ఉన్నది. అంతేకాదు; దేశభాషలు సక్ర మముగా అభివృద్ధిచెంది ఉచ్ఛస్థాయిని అందుకో గలుగు టకుగాను తగినంత ప్రోత్సాహము కూడ ఇవ్వవలసి యున్నది.

కళాశాలలో పాఠ్యక్రమమును ఆంగ్లభాషలో బోధించు పద్ధతిని ప్రవేశబెట్టి మెకాలేప్రభువు మన దేశానికి తీరని అపకారం చేశాడు. అందుమూలాన విద్యార్థులకు విషయము సుబోధకము కాకపోవటము అలా ఉండగా... వారి ఉపజ్ఞ నశిస్తున్నది. ఆవ్యాహాత భావప్రకటనశక్తి అలవడటంలేదు.

"మనము పసితనాన తల్లియొడిలో ఉండి పలుక నేర్చినభాష- ప్రప్రథమంగా మన హృదయంలోని ఆనంద విషాదాలు వాచా బహిర్గతమై వచ్చినభాష- అట్టి మాతృభాషే సహజంగా హృదయస్పర్శియైనది. పదము ఉచ్చరితంకాగానే దాని భావమున్నూ తత్క్షణమే అనుభూతమౌతుంది అట్టి మాతృభాషలో గాక మరి యితర భాషలో బోధించటము విద్యార్థిని అనవసరంగా బాధించటమే అందువల్ల అతని ఆలోచనా శక్తి, భావస్వాతంత్ర్యము కుంటిపడిపోగలవు"—అని ఒక వఖ్యాత ఆంగ్లేయ రచయిత హెచ్. యన్. బ్రెయిల్స్ఫర్డు అంటున్నాడు.

గాంధిమహాత్ముడు కూడా ఇలా అన్నాడు— "పసిబిడ్డ ఆరోగ్యంగా పెరగటానికి తల్లిపాలు ఎంతగా ఉపకరిస్తాయో మానవుని మనోభివృద్ధికి మాతృభాష అంతగా సహాయకారి కాతుంది. కాదా మరి! పసిబిడ్డ తన ప్రథమ పాఠాన్ని తల్లియొడిలో అభ్యసిస్తుంది. కాగా పిల్లల మనోవికాసానికి మాతృభాషద్వారా గాక అన్యభాషలద్వారా ప్రయత్నించటము మాతృదేశంపట్ల అపచరించటమన్నమాటే ఈనగ్నసత్యాన్ని కొంచెం దీర్ఘంగా ఆలోచించిన మీదట విద్యాభిమానులంతా గుర్తించగలుగుతారు."

బాలబాలికల విద్యాభ్యాసము ఆంగ్లభాషలోనే కొనసాగవలెనని వాదించేతల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈనాడుకూడా చాలమంది ఉన్నారు ఉదాత్తములును వైజ్ఞానికములు అయిన భావాలకు అనుగుణ్యమైన భాష

ఆంగ్లమే నని వారి ఉద్దేశ్యము. విద్యార్థులకు దేశభాషల్లో బోధించటము తమమర్యాదకు లోపమని మనప్రొఫెసర్ల భావన. ఈ ఆచార్య శిఖామణులు కొన్ని విశ్వవిద్యాలయాలలో దేశభాషాసాహిత్యాలను గురించికూడా తాము దివ్యభాష, అని భావిస్తున్న ఇంగ్లీషులోనే ఉపన్యసిస్తారు సంస్కృతము, హిందీ, మహారాష్ట్రము, మొదలైన దేశభాషల ప్రశ్న పత్రాలు ఆంగ్లంలోనే ఉంటున్నవి ఇదంతా ఎటువంటి నవ్వులాట పంచాంగమో చూడండి! ఈ సంగతులన్నీ 'హాస్యరస తరంగిణి' అనీ 'నమ్మండి, నమ్మకపోండి' అని శీర్షికలక్రింద రాయదగినవి.

ఆంగ్లభాష మన దేశంలో విద్యాధికులనబడేవారికీ సామాన్య ప్రజకూ మధ్యన మహాదంతరాన్ని కల్పించింది. విశ్వవిద్యాలయాలలో 'డిగ్రీలు' కొని తెచ్చుకున్న మనయువకులు... అన్నవస్త్రాల కరువుతో కృశిస్తున్న లక్షలాది దేశీయులకు ఏమాత్రమూ సాయపడే స్థితిలో లేరు. వారు నేర్చుకొని వచ్చిన ఆవిజాతీయభాష ప్రజలకు అర్థంకాదు. ప్రజల భాష వారికి తెలియదు. మన విద్యాధికులకు ఇంగ్లాండు గురించీ, ఇంకా ఇతర పాశ్చాత్య దేశాల గురించి మాత్రమే తెలుసుగాని స్వదేశ పరిస్థితులేమీ తెలియవు అనిబెసెంటు అన్నట్లుగా "విద్యాభ్యాసము మాతృభాషల ద్వారా జరుగకపోవటం చేతనే భారతదేశం నాగరిక లోకంలో చాల వెనుక పడియున్నది కొలది మందిమాత్రంబాగా ఆంగ్ల విద్య నేర్చినవారున్నారు; అసంఖ్యాకులు సామాన్య,

ప్రజలంతా విద్యాగంధను లేనివారైనారు." ఇలా మనం గుడ్డిగా నడుస్తున్నాం. ముందుగతి కానకున్నాము.

ఇలా అంటున్నానని నన్ను మీరు అపార్థంచేసుకోవద్దు ఆంగ్లభాష అంటే నాకు ద్వేషం లేదు. అనర్ఘమైన సాహిత్య సంపద కల భాష అది. వ్యాపారికంగా రాజకీయంగా అది అంతర్జాతీయభాష యైనది కాని అంతమాత్రాన దాన్ని తెచ్చి బలవంతాన మన గొంతుల్లో నూరిపోయటం సబబుగా లేదు. ఉన్నతపాఠశాలలో మన విద్యార్థులు ఆంగ్లభాషను ఒక నిర్బంధ విద్యగా అభ్యసించనీయండి పోనీ. కాని ఈ దేశంలో ఆంగ్లం ద్వారా బోధనాపద్ధతులు సాగుతూండవలసిన అవసరం ఏమిటో నాకు బోధపడటంలేదు. తమ మాతృభాషలోనే బాలబాలికలు చివరవరకూ విద్యాభ్యాసము చెయ్యావలె. అది వారి జన్మహక్కు.

మాతృభాషలోనే బోధనాపద్ధతి సాగవలెనన్న ఆశయానికి విరుద్ధంగా కొందరు విద్యాధికులు కావించే వాదనలను నేనిక్కడ చర్చింప దలచుకోలేదు, ఆ సంబంధమైన విషయ సంగ్రహమంతా నేను రాసిన 'Medi um of Instruction' అన్న పుస్తకంలో పొందుపరిచాను. కావలసిస్తే చదువుకోవచ్చు. మన దేశంలో ఆంగ్లబోధనాపద్ధతి అత్యంత విషాదకరమైనదని నేను ఖండితంగా చెప్పగలను అది ఎంత అసందర్భమైనదో, ఎంత నిరుపయోగమైనదో ఇప్పటికైనా మనం వెంటనే గుర్తించాలి:

"విదేశీయపాలనలో మనకు వచ్చిపడిన ఘోర అనర్థాలలో ఈ ఆంగ్లభాషాబోధన పద్ధతి ఒకటి. అది జాతీయతను మూలంలోనే కొటికివేస్తున్నది; విద్యార్థుల ఆయుఃపరిమితిని తగ్గించివేస్తున్నది; వారికి సామాన్య ప్రజకూ మధ్య మహాదంతరాన్ని కల్పిస్తున్నది; విద్య పూర్తిఅయేసరికి అస్తిపాస్తులను హరించేస్తున్నది ఇలాగే పరిస్థితులు సాగితే జాతీయత నశించిపోక తప్పదు. కాబట్టి ఒక 'మాయమంత్రం' అనదగిన ఈ ఆంగ్ల బోధనాపద్ధతిని మనం ఎంత శీఘ్రంగా అంతమొందిస్తే అంత మంచిది... దేశానికీ, ప్రజానీకానికీ"— అని గాంధిమహాత్ముని సూక్తి.

లోగడ కొన్ని దశాబ్దులనించీ 'విద్యాశాఖాపరిశీలన సంఘాల' వారు అనేకసార్లు సిఫార్సు చేసియున్నప్పటికీ... ఆఖరుకు హైస్కూళ్లలోనైనా మాతృభాషలో బోధించుపద్ధతిని ప్రవేశపెట్టారు కాదు. ఇది మిక్కిలి విచారకరమైన సంగతి. ఇకనించి అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ ఇంటర్మీడియేటు బి. ఎ. తరగతులందుకూడా విద్యాభ్యాసము తప్పనిసరిగా మాతృభాషలందే జరుగవలసియున్నది. వెంటనే వారు తమ విద్యుక్తమును పాటించవలె; లేదా వారిబుద్ధి మారునంతవరకూ కాలము వేచియుండదు. ఆంగ్లభాష ఒక వెలుగు వెలిగింది చాలు; ఇక చల్లారిపోవలసినదే.

ఆంగ్లభాషాబోధన పద్ధతుల వలని అనర్థాలను విద్యార్థులు నిస్సహాయులై గుడ్లు వొప్పజెప్పి చూస్తూ ఉరుకోలేరు. స్కూళ్లలోనూ, కాలేజీలలోనూ విద్యా-

బోధన మాతృభాషలలోనే జరుగవలసినదిగా వారు అనిమిషమయిన ఆందోళనచేస్తూ ఉండాలి. తమసంఘ సమావేశాలలో అలాగని తీర్మానములు గావించి వాటిని విద్యాశాఖాధికారులకు పంపాలి. మా మాతృభాషలోనే మేము విద్యనేర్చుకుంటాం అని విద్యార్థులు గట్టిపట్టు పడితే ఎంత వారూ ఒకవిజాతీయభాషను తెచ్చి వారి నెత్తిన రుద్దటానికి సాహసించలేరు.

విద్యార్థి సంఘాలవారు సారస్వత సమావేశాలు కూడా జరుపుతూ ఉండాలి. దేశబాషలలో వాదోపవాద సభలు, వక్తృత్వపోటీలు, ఉపన్యాసాలూ అప్పుడప్పుడు ఏర్పాటుచేస్తూ ఉండాలి. తద్వారా విద్యార్థిబృందంలో దేశ భాషాభిమానం పెంపొందుతుంది.

---

8 హిందూ - ముస్లిం - ఐక్యత

హిందూ మహమ్మదీయ పరస్పర విద్వేషము మాతృభారతికి తీరని కళంకం; మనస్వారాజ్య సంపాదనకు పెద్ద ఆటంకం. హిందూ - ముస్లిం సంబంధాలనుగురించి చరిత్ర పరిశీలిస్తే నేడున్న ఈ మతవైషమ్యం యాభై సంవత్సరాలపూర్వం ఉండేదికాదని తెలుస్తుంది. ఈ నాడైనా ఏడులక్షల గ్రామాల్లోని భారత ప్రజ మత విభేదాలంటూ లేకండానే ఉంది. అసలీ హాలాహలాన్ని బ్రిటిష్‌పాలకులే—ఈ ఇరవయ్యో శతాబ్దారంభంలో 'ప్రత్యేక నియోజకవర్గా' లంటూ ప్రవేశపెట్టి—ఎక్కుం

చారు. అది ఇన్నాళ్ళనుంచీ మెల్లగా పనిచేస్తూ ఉన్నది. దాని పరిణామమే నేటి 'పాకిస్థాన్' నినాదం హిందూ ముస్లిం విభేదాలు పాలకులు పెంపొందించిన వన్నమాట యదార్థమే. అయినా ఈ 'మతసమస్య' ఉత్పన్నం కావటానికి మనం చేసిన తప్పిదాలూ ఉన్నవి కాబట్టి ఈ రెండుజాతుల సమైక్యతను సాధించేందుకు మనకాయశక్తులా కృషి చెయ్యవలసియున్నది

పాకిస్థాన్ గురించి రెండుమాటలు చెబుతాను బలవంతములైన సామ్రాజ్య దేశాలముందు యూరప్‌లో చిన్న చిన్న రాజ్యాలు ఛిన్నాభిన్నమైపోతూన్న ఈరోజుల్లో భారతదేశ విభజనను ప్రతిపాదిస్తూన్న పాకిస్థాన్ నినాదం అవివేకజనితము, హాస్యాస్పదమున్నూ. భారతదేశాన్ని రెండు రాజ్యాలుగా విభజించటమువల్ల బ్రిటిషు అధికారము మరింత సుస్థిరమై, మనదాస్యము శాశ్వతమౌతుంది 'ముస్లింలు ఒక ప్రత్యేకజాతి' యన్న వాదన సాంఘిక శాస్త్ర ప్రాథమిక సూత్రాలకే విరుద్ధము, భారతదేశ చరిత్రకున్నూ వ్యతిరేకమే. జిన్నా 'పాకిస్థాన్ అంటూ పలవరిస్తున్నాడంటే ముస్లిం రాజ్య సంస్థాపన' కాదు అతని ఆశయం... దేశంలో తద్వారా రాజకీయ ప్రతిష్టంభనము సృష్టిస్తూ ఉంటే అతనికి ఆనందంగా ఉంటుంది. ఈనాటికీ అతడు పాకిస్థాన్ గూర్చి సమగ్రంగా విస్పష్టంగా నిర్వచించనే లేదు. లోలోపలనే విజృంభిస్తూ ఉంటుంది కామాలు అతని పాకిస్థాన్ ప్లాను యావద్భారత దేశాన్ని ఆక్రమించుకునేంత వరకూ.

అట్టి ముస్లింనాయకత్వాన్ని మనం అంగీకరించ లేము. కాని ముస్లిం ప్రజలపట్ల మనం అసూయాద్వేషా లను పెంచుకోవటం ఆత్మవిధ్వంసకమైన పని. ఈరెండు జాతుల పరస్పర సామరస్యానికి, సమైక్యతకూ కృషి చేయకండా... హిందువులు కయ్యానికి తయారై మహా మ్మదీయులను పూర్తిగా అణగద్రొక్కివేయాలి... అని కొందరు నాయకులంటున్నారు. కాని ఈ దేశంలో అట్టి యుద్ధాన్ని హామీ తుమీ తేలేవరకూ బ్రిటిష్ ప్రభు వులు చూస్తూ ఊరుకోరు. వారుమనలో మనల్ని కొంతవరకు మాత్రమే పోట్లాడుకోనిస్తారు. తుదివరకూ పోరాటం సాగి ఏదో ఒకరకంగా సమస్యా పరిష్కారం అయితే... అదివాంస్వార్థఆశయాలకు ఆఘాతమౌతుంది. కాగా సాంఘికమైత్రి ఈదేశానికి అత్యావశ్యకమైనది. జాతీయైక్యత లేని భారతదేశాన్ని బ్రిటిష్ ప్రభుత్వంకొల్ల గొడుతూనే ఉంటుంది. హిందూ - ముస్లిం సమైక్యత సిదించిననాడు మనదాస్యశృంఖలాలు పటాపంచలౌతవి వస్తుతః ముస్లిం - నాయకత్వానికి స్వస్తి చెప్పవలె నంటే— జాతి వైషమ్యాగ్నిని రగుల్కొల్పటం కాదు మనం చేయవలసినపని. ముస్లింలతో మైత్రి పెంపొం దించుకోవాలి; వారిపట్ల సమరసభావంతో వ్యవహ రించాలి.

ఎంతో ప్రముఖమైన ఈ జాతీయైక్యతా సిద్ధికై విద్యార్థుల కర్తవ్యం ఏమిటి ఇవిగో కొన్ని సూచనలు:

1. విద్యార్థులు జాతి విద్వేషములను... వంపుతో వలెను. హిందూ - ముస్లిం విద్యార్థులు ...

వంతో సమరసంగా, సహృదయ్యతగా వ్యవహరించాలి నేటి విద్యార్థులే భవిష్యత్ పౌరులు మత వైషమ్యాలు వారిలో అంతర్హితములైతే రెండుసంవత్సరాల్లో శాశ్వత హిందూ - ముస్లింఐక్యత నెలకొంటుంది.

౨. మత ప్రాధాన్యంగల స్కూళ్ళను, కాలేజీలను, వాటికి ప్రత్యేకఅనుబంధములైన వసతి గృహాలను నిర్మూలించేందుకు విద్యార్థులు ఆందోళనచెయ్యాలి. అట్టి సంస్థలే మతవైషమ్యాలకు పుట్టిళ్ళు.

౩. హిందూ విద్యార్థులు కురాన్ చదువుకోవాలి మహమ్మదు ప్రవక్త చరిత్రను కూడా పఠించాలి. అలాగే ముస్లిం విద్యార్థులున్నూ హిందూమత గ్రంథాలను అవలోకించాలి. అందువల్ల ఇరుతెగలందూ మతసహనం ఏర్పడగలదు.

4. ఇద్, మొహరంలాంటి మహమ్మదీయుల పండగల సందర్భాల్లో హిందూ విద్యార్థులు తమముస్లిం మిత్రుల ఇళ్లకు వెళ్ళివస్తూ ఉండాలి, అలాగే హోళీ, దీపావళిలాంటి హిందువుల పండుగల్లో ముస్లింవిద్యార్థులు సమ్మితులు కావచ్చు.

౫. విద్యార్థిసంఘాల ఎన్నికల సందర్భంలో స్వమతాభిమానాలకు తావుండరాదు బాధ్యతాయుతపదవులకు ముస్లింవిద్యార్థులను కూడా ఎన్నుకుంటే పరస్పర విద్వేషాలు పోతాయి. ఈ పద్ధతి మున్ముందు రాజ్యాంగ లో సంయుక్తనియోజకవర్గాలకు దారితీస్తుంది.

ఇవి కొన్ని సూచనలు మాత్రమే. హిందూ ముస్లిం సమైక్యతా దోహదములైన మన విద్యుక్త ధర్మా

లను ఇంకా కొన్నింటిని విద్యార్థులు నిర్ణయించుకుని అనుసరించవచ్చును.

హిందూ - ముస్లిం జాతుల మధ్య ప్రస్తుతం ఏర్పడిన అంతరాన్ని పూడ్చివెయ్యాలి. అలాగాక ఎవరికి వారు 'నాలిపి నాభాష, నాసాహిత్యం, నాసంస్కృతి' అంటూ దూరదూరం పోవటానికి ప్రయత్నించేట్టయితే పాకిస్థాన్ తప్పదు.

'అఖండ హిందూస్థాన్' అని గర్జిస్తూన్న మహానుభావులు కూడా సాంఘిక - సాంస్కృతిక విభేదాలను మరింత జటిలం చేసేధోరణిలో మాటాడుతున్నారు. ఇది చాల విచారకరమైనసంగతి. భారతదేశం అవిభాజ్య-ఏకఖండంగా ఉండవలెనంటే అన్నిమతాలవారూ అన్నదమ్ముల రీతిని ఉండాలి. కొన్ని రైలుస్టేషనులలో హిందువులకు మంచినీళ్ళువేరు, మహమ్మదీయులకు మంచినీళ్ళువేరు. ఇట్టి ఆచారాలు నశించాలి. సాంఘికమైత్రి లేని రాజకీయైక్యత స్వప్నతుల్యము.

---

9 అస్పృశ్యతానివారణ

భారతీయుల సాంఘిక జీవితంలో అస్పృశ్యత అనేది మరొక అనర్థం. ఇది ఎందుకు, ఏనాడు మనలో ప్రవేశించిందో చెప్పటం కష్టం. అది మిక్కిలి గర్హ్యమైన ఆచారమని మాత్రం మనం ఒప్పుకోవలసిందే. [illegible]

అహం' స్వార్థం దానికి మూలకందాలు, కొన్నిచోట్ల హరిజనుడు కనిపించినంత మాత్రాన్నే బ్రాహ్మణుడు మైలపడిపోతాడు. మనం అస్పృశ్యులను పశువులకంటె హీనంగా చూస్తున్నాం. మన బావుల్లో వాళ్ళు నీళ్ళు తోడుకోకూడదు. అగ్రజాతుల నిర్దాక్షిణ్య ప్రవర్తనలకు ముఖ్యంగా పల్లెలలో హరి జనులు ఎన్నోకష్టాలను భవించ వలసి వస్తున్నది. హరిజనులపట్ల హిందువుల ప్రవర్తన హింసాత్మకంగా ఉంది. హిందువులంటే— రానురాను హరిజనులకు ద్వేషం ప్రబలిపోయిందంటే అది హరిజనుల తప్పా? ఈ అస్పృశ్యతను మనంత్వరలో నిర్మూలించకపోతే భారతీయుల సాంఘిక జీవితం దుష్పరిణామాలకు లోనుగావలసి ఉంటుంది!

పర ప్రభుత్వపు దాస్యంలో ఉన్నంత కాలమూ మనమంతాకూడా అస్పృశ్యులమేనని హిందువులు... ముఖ్యంగా అగ్రవర్ణాలవారు జ్ఞాపకం ఉంచుకోవాలి. ఈ మనపాలిన దేశంలో ఆంగ్లేయులే బ్రాహ్మణులు. ఈనగ్న సత్యాన్ని మనం సంపూర్ణంగా అవగతం చేసుకున్న మర్నాడే అస్పృశ్యత చాలవరకు నిర్మూలిత మౌతుంది మనమంతా భగవంతుని బిడ్డలం. మనలో మనం ఉచ్చ నీచ విభేదాలను కల్పించుకోవటం భగవంతుని యెడల అపచరించట మన్నమాటే.

అస్పృశ్యతానివారణ కొరకు విద్యార్థులు అను**సరించవలసిన కొన్ని సూచనలు.**

1. మనం సనాతనులం; తక్కువ కులస్థులను తాకనే కూడదు' అన్న భావాన్ని విద్యార్థులు వదల్చుకోవాలి; తమ తల్లిదండ్రులకు కూడా నచ్చచెప్పాలి.

2 విద్యార్థులు తమ కళాశాలలకు అనుబంధితాలైన భోజన - వసతి గృహాలలో నౌకరీకి హరిజనులనే నియమించుకోవాలి అనాకర్లు శుచి, శుభ్రత పాటించ వలసినదే

3. విద్యార్థులు జట్లుజట్లుగా అప్పుడప్పుడు హరిజనుల గూడెములకు వెడుతూ, వారితో సాయలా పాయలాగా ఉంటూ, ఆరోగ్యసూత్రాల్ని ముఖ్యంగా వారి బిడ్డలకు ఉపదేశిస్తూ ఉండాలి.

4. స్కూళ్ళలోనూ, కాలేజీలలోనూ హరిజన విద్యార్థుల భావములను గౌరవించ వలసినదే. వారిని చిన్న బుచ్చే ప్రవర్తన అగ్రవర్ణస్థు లనబడే విద్యార్థులకు తగదు. సాంఘిక సమావేశాల్లోనూ, విందు సందర్భాల్లోనూ వారి మనసు నొచ్చేరీతిని ఎవరూ ప్రవర్తించకూడదు!

హరిజనులకోసం ప్రత్యేక కళాశాలలు, ప్రత్యేక వసతి గృహాలు ఏర్పరిచే ప్రయత్నాలను సాగనీయకూడదు. అట్టి యేర్పాట్లు అస్పృశ్యతను నిర్మూలించటానికి బదులుసాంఘిక జీవితంలో ఉచ్చనీచ విభేదాలను శాశ్వతం చేస్తాయి.

ఈ హరిజన సమస్యతో పాటు విద్యార్థులు... దేశంలో అక్కడక్కడ నివసిస్తున్న ఆదిమనివాసుల అభ్యుదయానికి కూడా పాటుపడాలి, క్రీస్తు మిషనరీలు

ఈ ఆదిమనివాసుల అభివృద్ధికి కొంత కృషిచేశారు. కాని మనమే మనదేశంలో వెనుకబడి యున్న సోదరజాతులకు ఎందునా ఉపయోగ పడ్డాంకాదు. ఆదిమనివాస స్థానాలకు చేరువగా ఉన్న కళాశాలలలోని విద్యార్థులు ఈ బాధ్యతను నిర్వహించవలె.

—*—

10 సాంఘిక సేవ

కష్టసమయాల్లో దేశీయులను ఆదుకుంటూ విద్యార్థులు చెయ్యగల సాంఘికసేవ ఎంతైనా ఉన్నది. రాజకీయ నిర్బంధితుల కుటుంబపోషణ నిమిత్తం వారు విరాళాలను వసూలు చెయ్యాలి. వేలకొలది దేశభక్తులు ప్రభుత్వపు జైళ్ళలో మగ్గుతూన్నారు. కష్టాల్లో ఉన్న వారి కుటుంబాలకు తగినంత ధనసహాయం చేకూర్చిపెట్టటం గొప్పసంగతి. రోజుకు ఒక అణా చొప్పున అయినా కూడబెడుతూ విద్యార్థులు దేశోపయోగకరములైన నిధులకు తాము గూడా చందాలు ఇవ్వాలి.

ఇట్టి పనులు కేవలము సాంఘికములు, దాక్షిణ్య చోదితములు. కాబట్టి అందుకు విద్యాశాఖాధికారులు అడ్డు పుల్లలు వెయ్యకూడదు.

యుద్ధసమయంలో మితిమించిన కష్టనష్టాలకు లోనైనవి బెంగాల్-బీహార్-ఒరిస్సారాష్ట్రములు అక్కడి విద్యార్థులపై బాధ్యత ద్విగుణీకృతమైంది. వారు జట్లు జట్లుగా ఏర్పడి క్షామబాధిత ప్రజలకు సాయం

చెయ్యాలి. బెంగాల్‌లో తిండి కరువైంది. ఇప్పుడు గుడ్డ కూడా కరువైంది. ఈ రెండు కష్టాలూ మానవుడు తెచ్చి పెట్టినవే. పారంలేని మానవుని స్వార్థప్రవృత్తి పరిణామములే అవి, బీద ప్రజలకు ముఖ్యంగా పల్లెటూళ్ళలోని దరిద్రనారాయణులకు శాయశక్తులా సేవచెయ్యటం విద్యార్థుల విధ్యుక్త ధర్మం.

---

11 విద్యావ్యాసంగం

ప్రతివిషయాన్ని గురించి సమగ్రంగా చదివి తెలుసుకోవాలన్న ఆకాంక్ష మన విద్యార్థులలో చాల తక్కువగా ఉన్నది. ప్రస్తుత విద్యావిధానం వారిని అలాగ తయారు చేసింది మరి! ఎంత సేపటికి వారి ఆశయం "ఎలా పరీక్షలో నెగ్గి బయట పడతామా' అని మాత్రమే. దేశ సమస్యలను గూర్చిన సమగ్రవిషయ సంగ్రహం కోసం వారు ప్రయత్నించటమే లేదు. కమ్యూనిస్టు మిత్రులు మాత్రం ఈ విషయంలో కొంచెం జాగ్రత్తపడుతున్నారు. వివిధ విషయాలను గూర్చి విద్యార్థులు అనవరతం చదువుకుంటూ ఉండాలి. సోషలిజమ్, బొల్షివిజమ్, ఫాసిజమ్, గాంధీ ఇజమ్ మొదలైన వివిధతత్వాలను గూర్చి విద్యార్థులు అన్నివివరాలనూ సంపూర్ణంగా తెలుసుకోవాలి. మిడి మిడి జ్ఞానంవల్ల లాభంలేదు, స్కూళ్ళలోనూ, కాలే,

జీలలోనూ అట్టి విద్యాసంగానికి అవకాశాలను కల్పించవలె. సూటిమాటిక్స్ పార్టీ రాజకీయాలను గురించి వివాదపడుతూ వృథాకాలక్షేపం చెయ్యకూడదు. నైతికంగాను వైజ్ఞానికంగా అవసరమైనంత విషయసంగ్రహం చేసి, పెద్ద పెరిగిన తర్వాత ఉత్తమ పౌరబాధ్యతలను నిర్వహించగలందులకు అర్హత సంపాదించుకోవాలి. సంపూర్ణ విద్యావ్యాసంగం, కార్యదీక్ష లేనివారు ఉత్తమపౌరులనిపించుకోజాలరు.

మా కాలేజీలో అట్టి విద్యావ్యాసంగానికి అవకాశాలను కల్పిస్తున్నాం. విద్యార్థులు తప్పని సరిగా చదువవలసిన గ్రంథాల 'లిస్టు'ను తయారుచేస్తున్నాం. ఇట్టి విద్యావ్యాసంగము విద్యార్థుల విజ్ఞానదాహాన్ని తీర్చగలవు. జ్ఞానవిజ్ఞానాన్వేషణ లేనివాడు విద్యార్థి కాడు.

గాంధిజీ రాసిన Constructive programme its meaning and place" రాజేంద్ర ప్రసాద్ రాసిన Constructive Programme'some suggestions, అన్నగ్రంథాలు విద్యార్థులకు ఎంతైనా ఉపయోగిస్తాయి. విద్యార్థిసమస్యలను గూర్చి గాంధిజీ అనేక వ్యాసాలు రాశారు, చాల ఉపన్యాసాలిచ్చారు. వాటి నన్నింటినీ ఆనంద శ్రీహింగోరాని పుస్తకరూపేణా ప్రచురించారు. అది యువకులు తప్పక పఠించవలసిన పుస్తకం.

12 సంఘ సంస్కరణ

కళాశాలలలో చదువుకుంటూనే విద్యార్థులు సంఘసంస్కరణోద్యమానికి చాలవరకు చేయూత ఇవ్వ వచ్చును. అందుకుగాను వారు ప్రత్యేకంగా కొంత సమయాన్ని వినియోగింప నక్కరలేకండానే ఒక కార్య క్రమాన్ని నేనిక్కడ ప్రతిపాదిస్తున్నాను. విద్యార్థులు పూనుకుని ముఖ్యంగా సాగించవలసిన కొన్ని సంస్క రణలు:

1. బాల్యవివాహాలు:—మనవారి శరీరపుష్టిని, ఆరోగ్యాన్ని క్షీణింప జేస్తున్న సాంఘిక దురాచారా లలో బాల్యవివాహపద్ధతి ముఖ్యమయినది. నిజానికి ఈ దే శంలో అనేకమంది అకాలమృత్యువువాత పడుతున్నా రంటే—శిశుమరణ సంఖ్య అత్యంత విషాదకరంగా ఉన్నదీ అంటే-అందుకు ప్రధాన కారణం ఒకపూటైనా కడుపునిండా తినే ఆస్కారం లేని ఘోర దారిద్ర్యమే. అయినా బాల్యవివాహాలు కూడా అందుకు దోహదం ఇస్తున్నవి. అది మనసంఘంలో ఒక శాపంలా ఎప్పుడు వచ్చి ప్రవేశించిందో మరి! ఆదికాలంలో ఈ ఆచారం ఉన్నట్టు, మన మతగ్రంథాల్లో ఎక్కడా నిదర్శనం కని పించదు. ఈ అనర్థానికి చరిత్రాత్మక కారణాలు ఏమైఉన్నా దాన్ని త్వరలో రూపుమాపవలసిన బాధ్యత మనం గుర్తించాలి. మన యువతులు శరీరపుష్టి, బుద్ధి బలము సమకూర్చుకో వలసిన లేతవయసునందే బిడ్డల తల్లు లౌతున్నారు. శిశు ఎంత ప్రకృతి విరుద్ధంగా ఉందో

ఆలోచించండి. ఈవిధంగా బాల్యవివాహాలవల్ల ఇంద్రియపుష్టి నశిస్తున్నది; నరాల బలహీనత ఏర్పడుతున్నది; ఆయువు క్షీణిస్తున్నది. జాతిని నిస్తేజమూ, నిర్వీర్యము చేస్తున్న దురాచారం ఇది.

ఆర్థికంగా చూచినా ఈబాల్య వివాహాలు అనంగీకారములే. మన యువకులు విద్యార్థిదశలోనే పెళ్ళిళ్ళు చేసుకుంటున్నారు. కళాశాల, లనించి బైటికి రాగానే తమకుటుంబాలను పోషించుకోగల శక్తిసామర్థ్యాలు వారికి ఉండవు. నిరుద్యోగ సమస్య మాధ్యతరగతి వారిని నిలువదీసి తర్జిస్తున్నది. ఉద్యోగ మూ దొరకదు; కుటుంబనిర్వహణబాధ్యతలా నానాటికి దుర్భరములౌతూ ఉంటాయి. ఇక జీవితం ఎంత నికృష్టంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. యువకులు చీకుచింతలతో కుృంగిపోక తప్పదు. వారికుటుంబ జీవితము సౌఖ్యప్రదము కాకపోగా నరకయాతనగా పరిణమిస్తున్నది.

కాబట్టి విద్యార్థులు జీవితంలో చక్కగా కుదురుకున్న తరువాతనే—కుటుంబ పోషణకు తగినంత ధనార్జన చెయ్యగలిగిననాడే—వివాహం చేసుకోవాలి. సాధారణంగా తల్లి దండ్రులు తమ బిడ్డలకు చిన్నతనంలోనే పెళ్ళిళ్ళు చేసి వెయ్యాలని ఆరాటపడతారు. కానివిద్యార్థులు వాస్తవిక పరిస్థితులను గుర్తించాలి 'విద్యార్థులు స్వతంత్రయసంపన్నులై—తమకు ఇష్టంలేని పనులను తమచే చేయించేందుకు ప్రయత్నించే శక్తులను ధైర్యంగా నిరోధించగలవారై ఉండవలెను. ముఖ్యంగా

వివాహవిషయంలో తమ అభీష్టమునే కొనసాగిం
చుకోవలెను''—అని గాంధిజీ ఉపదేశం.

2. కట్నాల పద్ధతి ;-కట్నాల పద్ధతి కూడా దేశం లోని అన్ని రాష్ట్రాలకూ వ్యాపించిపోయింది. త్వరలో రూపుమాసి పోవలసిన మరొక దురాచారం ఇది. వరుని గాని, కన్యనుగాని శుల్కం ఇచ్చి కొనుక్కోవటమైతే అది వివాహం అనిపించుకోదు ప్రజల్లో వ్యాపారదృష్టి రెచ్చిపోయిన కాలం ఇది. అందుచేత వారికి మానవ జీవితపు విలువ తెలిసి రావటంలేదు. హృదయం మొద్దుబారిపోతున్నది. రెండు హృదయాల పవిత్ర సమ్మేళనము ఆశయంగా ఉండవలసిన వివాహం ఒక వ్యాపారతంతుగా దిగజారిపోయింది. ఎంతశోచనీయం!

"తప్పని సరిగా కట్నం తీసుకొని వివాహమాడే యువకుడు ఎంతచదువుకుని ఏం లాభం? అతని వలన దేశానికే అవమానం. కట్నాన్ని స్వీకరించి అతడు స్త్రీ జాతినే అవమానిస్తున్నా డన్నమాట.'' అని గాంధిజీ అన్నాడు. కట్నాల పద్ధతి నీచాతి నీచమైనదిగా ప్రజలంతా గుర్తించేలా ప్రబోధం చెయ్యాలి. కట్నానికి చెయిచాచి కలుషితుడైన ప్రతియువకునీ సంఘం నించి వెలివేయ వలసినదే.

గాంధిజీ ఇంకా ఏమంటున్నాడో చూడండి, "కట్నంకోరే యువకుని మేము పెళ్ళిచేసుకోము. అట్టి బేరగాళ్ళను కట్టుకొని అవమానితులయ్యే కన్న యావజ్జీవమూ అవివాహితులముగానే ఉంటాము —అని బాలికలు నిరాఘాటంగా చెప్పాలి. తల్లి దండ్రులువారికి

అలాంటి విద్య గరపాలి. పరస్పర ప్రేమ, పరస్పర అంగీకారము — ఇవే అవశ్యకములైన వరకట్నాలూ, కన్యాశుల్కాలున్నూ"

వర్ణవ్యవస్థ కూడా కట్నాల పద్ధతిని ప్రోత్సహిస్తున్నది. వర్ణాంతర వివాహాలు కూడదని ఒక నిషేధం ఉండాయెను. వరుని ఎన్నుకోటంలోగాని, కన్యను వెతుక్కోటంలోగాని స్వకులాన్ని దాటి పోకూడదు. తత్ఫలితంగా కట్నాల రేటు పెరుగుతూ ఉంటుందేగాని తగ్గదు. ఈదురాచారం నశించాలంటే వర్ణాంతర వివాహాలనూ, జాత్యంతర వివాహాలను కూడా ప్రోత్సహించ వలసినదే.

ప్రతియువకుడూ కట్నం తీసుకోకుండా వివాహమాడి తక్కిన వారికి మార్గదర్శకుడు కావాలి. ఇలాగ సంఘ సంస్కరణోద్యమానికి తాను తోడుపడవచ్చును.

3. వర్ణవ్యవస్థ: వర్ణవిభజనకూడా నిర్మూలము కావలసినదే, అది వివాహ సమస్యను క్లిష్టతరం చేస్తున్నది; హిందూసంఘానికి అవమానకరమైన విభేదాలను సార్వకాలికంగా సుస్థిరం చేస్తున్నది. అంటరాని తనము యనర్థాలను మరల ఇక్కడ ఏకరువు పెట్టనక్కర లేదు.

"అంటరాని తనము ఒకపాపం; క్షంతవ్యము కాని ఒక అపరాధం. ఈవిష సర్పాన్ని చంపివేయ్యక పోతే అదే మన హిందూ సంఘాన్ని తన విషవాయువులలో ఆహరించేస్తుంది"-అని గాంధిజీసూక్తి.

వర్ణవ్యవస్థ అభివృద్ధి నిరోధకంగా ఉన్నది. అది మానవ జాతిలో ఉచ్చ-నీచ విభేదాలను సృష్టిస్తున్నది.

"అతని కంటే నేనే అధికుణ్ణి అని భావించే వాడుతోడి మానవుని పట్ల, భగవంతుని పట్ల ద్రోహి అవుతున్నాడు"-అని గాంధిజీ అంటాడు.

గాంధిజీ వర్ణవ్యవస్థను సమర్థిస్తాడని కొందరి అభిప్రాయం. అది పొరపాటు. ప్రస్తుత భారత వర్షంలోని వర్ణవ్యవస్థను గాంధిజీ ఎన్నడూ హర్షించడు. వంశపారంపర్యంగా వచ్చే వృత్తి ననుసరించియే 'వర్ణము' అని ఆయన నిర్వచనం. విజ్ఞాన ప్రబోధము, దేశరక్షణ, వర్తకవ్యాపారము, కృషి-ఇవి నాలుగున్నూ వృత్తులుగా నాలుగు వర్ణాలు ఏర్పడినవి ఈ నాలుగు వృత్తులూ ఎప్పుడూ ఉండేవే తన అభిరుచులను బట్టి, శక్తిసామర్థ్యాలనుబట్టిఎవడు ఏవృత్తినిఅవలంబించినా అవలంభించ వచ్చును. వంశపారంపర్యంగా వచ్చే వృత్తివల్ల తత్సంబంధమయిన సాంకేతిక పరిజ్ఞానం చప్పున అలవడుతుంది. ప్రస్తుతం అసలులో ఉన్న వర్ణవ్యవస్థ వృత్తిపై గాక, పుట్టుకపై ఆధారపడి ఉంది; పైగా శాఖా విభేదాలను పెంపొందిస్తున్నది; కాగా దాన్ని మనం నిర్మూలించ వలసిందే.

4 ఘోషాపద్ధతి:—యువకులు పూనుకొని రూపుమాపవలసిన దురాచారము ఈ ఘోషా నియమం. హిందూయుగంలో ఈ ఘోషా పద్ధతి మన దేశంలో లేదని చరిత్ర చెబుతున్నది ముస్లిం పరిపాలకుల ద్వారా ఇది దేశంలో ప్రాకివచ్చింది. మహమ్మదీయ బీబీలు 'పరదా' ఉపయోగించేవారు. అదొక 'ఫేషన్' [illegible]

కారణాలు కొన్ని ఉండవచ్చును. ఆగోడవలన్నీ మన కెందుకు? స్త్రీవిద్య అభివృద్ధి చెందుతూన్న కొద్దీ ఘోషా నియమం అంత మరీ ఘోరంగా పాటింప బడటంలేదు. కాని కొన్ని రాష్ట్రాలలో ఈ ఆచారం పూర్తిగా అమ లోఉంది.

ఘోషా నియమాన్ని పాటించు కుటుంబానికి చెందిన బాలికను వివాహమాడకూడదని విద్యార్థులు ఒకనిబంధన పెట్టుకోవాలి. తల్లిదండ్రులను ధిక్కరించి యైనా తమ భార్యలను ఘోషా పద్ధతినించి తప్పించాలి

ఘోషాపద్ధతిని నిర్మూలించటంవల్ల... సిగ్గువిడిచి వీధుల్లో స్వేచ్ఛగా తిరగటానికి లైసెన్సు వచ్చినట్లుగా యువతులు భావించరాదు. ప్రస్తుతం అమలులో ఉన్న ఘోషాపద్ధతి ఘోరంగా ఉంది; అందుచేత చదువుకున్న యువతీయువకులు దాన్ని తొలగించే ప్రయత్నాలు చెయ్యాలి.

పైని సూచించిన సంఘ సంస్కరణలను సాగించేటప్పుడు అనేక కష్టాలను ఎదుర్కొవలసి ఉంటుంది. విద్యార్థులు ధైర్యసాహసాలతో, ఆత్మవిశ్వాసంతో అన్ని అవరోధాలనూ గడచి సంఘసంస్కరణోద్యమంలో విజయులు కావాలి.

---

13 భారత సంస్కృతియందభిమానం

చాల కాలంగా మనం పాశ్చాత్యులను అనుకరిస్తూ వచ్చాం. వారి [illegible]

చాం. ఇకనైనా బుద్ధి తెచ్చుకొని భారతీయులవలె బ్రతుకుదాం. వేషభాషల్లో, హావభావాల్లో భారతీయులమ రలుచుకుందాం. మనలో నెలకొని వున్న పాశ్చాత్యనాగరికతా వ్యామోహాన్ని తుడిచివేద్దాం. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుందాం,

అని ప్రతియువకుడూ ఉత్తేజితుడై — వైభవోపేతమైన, అనాది సిద్ధమైన మన సంస్కృతి ప్రాతిపదికగా భారత జాతీయ పునరుద్ధరణకు నడుము బిగించవలె జాతీయ జీవితపు అన్ని శాఖలూ ఈ విధముగానే పునరుజ్జీవితములు కావాలి. ఈ నిర్మాణ బాధ్యత అంతా ఈ నాటి యువకులైన విద్యార్థుల భుజస్కంధాలపై ఉన్నది.

మన జాతీయ వస్త్రధారణముపట్ల మనకెందుకు అభిమానం ఉండకూడదు ఐరోపీయ వస్త్రధారణలోనే 'గౌరవ మర్యాద'లున్నాయన్న భావాన్ని మరచి పోవాలి ధోవతి, అంగీము ఇవి భారతజాతీయతకు నిరాడంబర చిహ్నాలు, భారతీయయువతులు చీరలు ధరించు పద్ధతి ఎంతో రమణీయమైనది; పాశ్చాత్య స్త్రీలుకూడా ఆపద్ధతిని అనుసరిస్తున్నారు. మన ఆడపడుచుల చీరసింగారం ముందు తెల్ల దొరసానుల వస్త్రధారణము ఎంత అందవిహీనంగా ఉంటుందో గమనించండి! అయినా కూడా ఫేషన్ బలిసిపోయిన కొందరు భారతీయయువతులు 'ఫ్రాకు'లపై, 'గౌను'లపైనే మోజుపడుతూ ఉన్నారు. అదిభావదాస్యం కాదా?

మన జాతీయభాషను చూచుకొని మనం ఎందుకు

కాదా? తమనోట ఎంతకటువుగా, అసహ్యంగా ధ్వనిస్తూ ఉన్నా... మనలో చాలమంది ఆంగ్లభాషలోనే మాటాడాలని మోజుపడతారు, ఎందుకోమరి! మనలో మనం ఇంగ్లీషులో పరిశంగించుకోవటం చూస్తే ఇంగ్లీషువాడు లోలోపల ఎంతగా నవ్వుకుంటాడు! తన జాతీయసాహిత్యం పట్ల అభిమానం గల వ్యక్తినే ఆంగ్లేయుడు గౌరవిస్తాడు. ఈ విషయం నేను లండన్ వెళ్ళినప్పుడు గమనించాను. ఇంగ్లండులోని భారతీయ విద్యార్థులు ఆంగ్లేయ సాంప్రదాయాలను అనుకరించటం చూస్తే అసహ్యం వేస్తుంది. "నీకు ఇంగ్లీషు వచ్చునా?"—అని నేనొక ఫ్రెంచి దేశస్థుని ప్రశ్నించాను "ఇంగ్లీషు కాదు, ఫ్రెంచి"—అన్నాడాతడు సగర్వంగా అట్లమనం మాత్రం "ఇంగ్లీషు కాదు, హిందూస్థానీ" అని ధీమాగా ఎందుకు అనకూడదు.

బ్రిటిష్ ఆచారాలను మనం ఎందుకు అనుకరించాలి? మన సభ్యత, సంస్కృతి ఏమయినవి? మన సంస్కృతిని పునరుద్ధరించుకుని, దాని విశిష్టతకు పులకించవలసిన సమయం ఏతెంచింది. ఇన్నాళ్ళూ పాశ్చాత్య నాగరకత వెంట పరుగులు పెట్టాం. నిరాడంబర జీవితాన్ని, ఉన్నత ఆశయాల్ని ప్రతిపాదించే మనం దివ్య సంస్కృతిని విస్మరించాం. అధికోత్పత్తి, పెట్టుబడిదారీ విధానం, ఇతర దేశాలను కొల్లగొట్టుకుందాం అనేటు రాశ, పరస్పరం గొంతులు నులుముకునే వర్తకపు

పాశ్చాత్య నాగరకత ప్రాదించే ఫలితాలు మనం కూడా అదే నాటకం ఆడి, పశ్చిమీయులతో పాటు అధః పతితులమవాదామా? మనదేశంలో పాశ్చాత్య నాగరకత మూర్తీభవించిన కోటీశ్వరునిగాదు సుమీ విదేశీయుల గౌరవించేది మరి యెవరిని? ఆపూరిపాకలో, మోకాలు దిగని కొల్లాయి ధరించి, లక్షలాది భారతీయుల ఏకైకాత్మ అయిన సేవాగ్రామ-ఆశ్రమ తపస్విని

స్వీయసంస్కృతిపై అభిమానం లేని జాతి జీవించలేదు. కాబట్టి మన విద్యార్థులు పాశ్చాత్య నాగరకతా వ్యామోహాన్ని చంపుకోవాలి,

India what can it teach us?" అనే గ్రంథంలో Max muller రాసిన ఈక్రింది వాక్యాలను విద్యార్థులు గమనించాలి:

"ప్రపంచంలో కెల్లా అధికతమంగా ప్రకృతి సంపద, ప్రకృతి సౌందర్యం కలిగి, భూతల స్వర్గమన తగినది భారతదేశమే. మానవహృదయము సంపూర్ణముగా వికసించి వివిధ జీవిత సమస్యలను అవలోకించి పరిష్కరించి... ప్లాటో కేంట్ ప్రభృతుల విజ్ఞానము కంఠస్థము చేసుకున్న వారిని కూడ ఆకర్షిస్తున్నది భారతదేశమే గ్రీక్-రోమన్ యూదీయ విజ్ఞానములలో పెరిగి వచ్చిన మన ఆంతరంగిక జీవితము, పవిత్రము, ప్రతిభావంతము, శోభస్కరము కావలెనంటే... అందుకు తగిన ఉపదేశము భారతీయ సాహిత్యమునందే లభ్యము కాగలదు"

విద్యార్థులు జాతీయ సాహిత్య సంస్కృతులను జీర్ణించుకునేందుకు మన మతగ్రంథాలను ఆసాంతం చదవాలి. ప్రతి హిందూ యువకుడు రామాయణం, మహాభారతం, భాగవతం, భగవద్గీత తప్పక చదవాలి. మన సంస్కృతి ప్రాతిపదికలు ఈ గ్రంథాల్లో దొరుకుతవి. ముస్లిం విద్యార్థులు తమ పవిత్ర చరిత్ర, కురాన్ అవశ్యం చదవాలి. ముస్లిం విద్యార్థులు హిందూ మత గ్రంథాలను, హిందూ విద్యార్థులు ముస్లిం మత మతగ్రంథాలను కూడా చదువుకో వలసిందే. విద్యార్థులంతా భారత దేశ చరిత్రను సమగ్రంగా చదవాలి, మత గ్రంథ పరిశీలన లేకుండా మాత్రం భారతీయ సంస్కృతి పునరుద్ధరణ అసంభవం.

---

14 నడవడి

ముఖ్యంగా విద్యార్థులు అనుక్షణమూ తమ నడవడికను చక్కదిద్దుకుంటూ ఉండాలి. ఆట పిల్లలమెత మర్యాదగా, సభ్యత ననుసరించి ప్రవర్తించాలి, తమ నడవడికను గురించి వేరొకరు వంక పెట్టేందుకు వీలుండ కూడదు. సౌశీల్యం లేనివారు ఈనిర్మాణ కార్యక్రమం లోపాల్గొని ఏమి చేసినా... అది అంతా ఇసుక మేడ వలె ఏనిమిషానో కూలి నేలమట్టమైపోతుంది. "మానవ జీవితానికి మకుటప్రాయమై వన్నె తెచ్చేది సౌశీల్యమే" అన్నాడు శామ్యూల్ స్మయిల్స్.

మనిషిలో త్రికరణశుద్ధి తప్పని సరిగా ఉండాలి ఏమతం బోధించినా 'సత్యం వద, ధర్మంచర' అనే. అఖిల వేదాంత సారమూ అదే "అర్థం లేని ఆవేశపరులు మతంపేరిట యుద్ధాలు చేస్తారు. సత్యబద్ధమైన ప్రవర్తన కలవాడే నిజమైన మతాభిమాని"—అని అలెగ్జాండర్ పోప్‌కవి అంటాడు. "నీకు నీవు సత్యసందుడివై ఉంటే ఇతర్లయెడ గూడా సత్యబద్ధుడివై యే ఉంటావు"—అని షేక్‌స్పియర్ మహాకవి వాక్యం.

నిర్మాణ కార్యక్రమంలో పనిచెయ్యటానికిగాని, ఉదాత్తమైన జీవితం గడుపుకోటానికిగాని... నిర్దుష్టమైన నడవడి, ఆత్మ పారిశుధ్యము తప్పనిసరిగా ఉండాలి. ఇంగ్లీషు నవలలద్వారా, సినిమాలద్వారా, వార్తా పత్రికలద్వారా పాశ్చాత్య ప్రభావము మన బుద్ధులను మార్చివేసింది. విశృంఖల విహారానికి అలవాటుపడ్డాం. నడవడికను గూర్చి శ్రద్ధ వహించటంలేదు. ఆత్మసంయమనమే జీవిత లక్ష్యంగా విద్యార్థులు పాటించాలి. ఆత్మసంయమనం లేని జీవితంచుక్కాని లేని పడవ వంటిది; ఏమిషాన ఏరాతికి డీకొని భిన్నాభిన్నమౌతుందో ఎవరికి తెలుసు!

నలవు వాంఛలు ఉండవచ్చును, తప్పేమీలేదు" ప్రణయావేశం ఉదాత్తమయినదే అని గాంధిజీ అభిప్రాయం. కాని అది 'భరతప్రజాసంవత్సర' మే వినిరోగా గంటావాతి, కానినాడు అది సాపహేతువే. భూమిమీద

పడగానే మన ప్రథమ పరిచయం మాతృదేవితో మాతృభావంతో ఆరంభించినది మన జీవితం. ఈభావమే యౌవన దశయందు స్త్రీజాతియెడల మన ప్రవర్తనను సరిష్కరించెయ్యాలి. మన్మథబాణాలను తప్పించుకోటం దుస్సాధ్యమేకాని నిగ్రహాం అలవర్చుకోవటం గొప్ప సంగతి. విద్యార్థులు 'సెక్స్' సమస్యలను విశాల దృష్టితో పరిష్కరించాలి; తద్విషయికమయిన ఉత్తమ రచనలనే వారు చదువుకోవాలి. యువకులు స్త్రీ పురుష సంబంధములను గూర్చి విశాలోదాత్త భావాలను పెంపొందిపచుకుంటే సంఘంలో అనేక దుర్ఘటనలు సంభవించకండా పోతాయి.

ఈసమయంలో విద్యార్థినులకు ఒక చిన్నసలహా "మగపిల్లలు మాపట్ల చాల విరసంగా, బేసబబుగా ప్రవస్తున్నారు"-అని ఆడపిల్లలు అభియోగం మోపుతున్నారు. ఆమాటా నిజమే, కాని తప్పు ఆడపిల్లలలోనూ లేకపోలేదు. "ఈకాలపు ఆడపిల్ల ప్రభావతి పాత్ర ధరించి డజను మంది ప్రద్యుమ్నులతో నాటకం ఆడాలని చూస్తుంది. సాహాసం జాస్తి. గాలికి వానకూ, ఎండకూ రక్షణగా ఉండేందుకుగాక ... యువకులను ఆకర్షించేందుకే వస్త్రధారణ విన్యాసాన్ని వినియోగిస్తున్నది"-అని గాంధిజీ పలికిన వాక్యాలను విద్యార్థినులు గమనించాలి. ఆడపిల్లలు పరిశుద్ధమయిన నడవడికను అలవరచుకుంటే వారిజోలికి వెళ్ళేందుకు ఏఖరైనాడికి గుండె ఉంటుంది.

ఈసందర్భంలో సహవిద్యను గురించి నా అభిప్రాయం చెబుతాను. ప్రాథమిక పాఠశాలల్లోనూ, కాలేజీలలోనూ సహవిద్య అంగీకారయోగ్యమే కాని మధ్యమ తరగతులలో మాత్రం సహవిద్య నిషేధించవలసిందే.

ఈ నిర్మాణ కార్యక్రమంలో మంచి నడవడికను చిట్టచివరి అంశంగా పొందుపరిచాను. కాని కార్యక్రమ నిర్వాహకులు ప్రప్రథమంగా సాధించవలసినదే అది. మంచి నడవడిక, నైతికబలం లేని యువకులు మాతృభూమికి నిజమైన సేవ చెయ్యలేరు.

తుది పలుకు

జాతీయపునర్నిర్మాణకార్యక్రమంలో విద్యార్థులు ప్రముఖబాధ్యతలను నిర్వహింపగలరని మొదటే చెప్పాను. దేశభవిష్య దభ్యుదయం నేటియువకుల బలస్థైర్యాలపై ఆధారపడి ఉంది. చీకటి మేఘాలు భయంకరంగా క్రమ్ముకువస్తున్నాయి, గానిమాతృభారతి భవిష్యత్తు ఉజ్జ్వలంగా ఉండగలదనే మనం విశ్వసింపవచ్చును. ద్వితీయ మహా సంగ్రామ సందర్భంలో మనదేశానికి అంతర్జాతీయ

ప్రాముఖ్యత వచ్చింది. బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశాన్ని శాశ్వతంగా తన యుసుపపాదం క్రింద తొక్కిపెట్టి వుంచాలని ఎంతగా ప్రయత్నిస్తుందో... మన భవిష్యత్ వ్యవస్థ అంత జేగీయమానంగా ఉండబోతున్న దన్న మాట ఉచ్ఛస్థితి, పతనం అన్ని జాతులకూ ఉంటాయి. పూర్వం ఒకనాడు భారత దేశం లోకోత్తర విఖ్యాతి పదమును చుంబించింది. చాలకాలం నించీ అతినికృష్ట మైన దాస్య జీవితాన్ని వెళ్లబోస్తున్నది. ఇప్పుడు రోజులు మారినవి మళ్ళీ మన దేశంలో అనంత సౌఖ్యభానూదయం కాబోతున్నది. యువకులంతా మన దేశ భవిష్యత్తును గూర్చి ఆశాపూరితులై ఉండాలి. అవసరమైన బాధ్యతలను నిర్వహించటానికి అందరూ నడుములు బిగించి సిద్ధం కావాలి.

అనుబంధము

గ్రామజీవన పరిశీలనా ప్రశ్నావళి

1. పేరు:-(ఎ) గ్రామంయొక్క పేరు. (బి) గ్రామంలోని యిండ్లసంఖ్య.

2. జనాభా:-(ఎ) మతముల వారీగా వర్గీకరణ. (బి) గ్రామంలోని హరిజన, మహమ్మదీయుల స్థితియేమి?

3. విద్య:-(ఎ) చదువుకొన్న వారెంత శాతం. (బి) ఐదు పదునేండ్ల వయసు మధ్యనున్న స్కూలుకు వెళ్లే పిల్లలయొక్క నిష్పత్తిఎంత? [శాతముతంఎంత?] (సి) గ్రామంలో ప్రాథమిక పాఠశాల వున్నదా? (డి) మొత్తం జనాభాకు ఉన్నత విద్యాభ్యాసం చేసిన వారి నిష్పత్తిఎంత? (ఇ) ఉన్నత విద్యాభ్యాసం చేసిన వారలు ఎంతమంది గ్రామాన్ని విడిచివెళ్లారు? (యఫ్) గ్రామంలో రాత్రిపాఠశాలకు వయోజనులు ఆతురతగావున్నారా?

4. మాతాశిశు సౌభాగ్యం:-(ఎ) గత వత్సరం ఎంతమంది ప్రసవించారు? (బి) గ్రామ మంత్రసాని ఎన్నికాన్పులు చేయించింది? (సి) ఎంతమంది తల్లులు చనిపోయారు? (డి) ఒక సంవత్సరం వయసులోపున చనిపోయిన శిశువుల మరణరేటుఎంత?

5. ఆరోగ్యం:-(ఎ) గతవత్సరం ఎంతమంది చనిపోయినారు? (బి) ఎంతమంది అంటువ్యాధులతో చనిపోయారు? (సి) జ్వరం, దురద, ఉబ్బసం, కుష్ఠు, క్షయ

సుఖసంకటాలతో ఎంతమంది బాధపడు తున్నారు ? (డి) గ్రామంలో హాకీంగాని వైద్యుడుగాని వున్నాడా ? (ఇ) లేనిచో, వైద్యసహాయానికై గ్రామస్థు లెంత దూరం వెళ్ళవలసి వస్తోంది ? (యఫ్) బీదవారి కుచిత వైద్య సహాయ సౌకర్యము లున్నవా ?

6. ఆహారం:-(ఎ) సంవత్సరం పొడుగునా రోజుకు రెండుసార్లు భోంచేసే వారెంతమంది ? (బి) 1. పాలు, 2. కాయగూరలు పండ్లు, 3. తమలపాకులు, చుట్ట, నల్లమందు, గంజాయి, సారా, 4. తేనిరుకై వారెంత ఖర్చు పెడుతున్నారు ?

7. ఆరోగ్యం:-(ఎ) గ్రామానికి వచ్చేబాటలు, గ్రామంలోనిబాటలు శుభ్రంగావున్నాయా, (బి) మలం చెత్తచెదారం విసర్జనకు సరియైన ఏర్పాట్లు వున్నవా ? (సి) మురుగు పారుదల ఏర్పాట్లు సరిగా వున్నవా ? (డి) హరిజనులకు, యితరులకు మంచినీటి సౌకర్యాలు వున్నవా ?

8. ఆదాయం:-(ఎ) గ్రామస్తుని సరాసరి సంవత్సర ఆదాయమెంత ?, ఎలావస్తోంది ? (బి) సంవత్సరంలో ఎన్నిమాసాలు అతను నిరుద్యోగంగా వుంటాడు ? (సి) స్త్రీలయొక్క మామూలువృత్తు లేమి ?

9. వ్యవసాయం:-(ఎ) గ్రామంలోని పంటస్థితి యేమి ? (బి) నీటిపారుదల సౌకర్యాలేవైన వున్నవా ? వుంటే తగినంతగా వున్నాయా ? (సి) గ్రామంలోని భూమిశిస్తు విధాన మెలావున్నది ?

10. గ్రామ పరిశ్రమలు:-(ఏ) గ్రామ పరిశ్రమ లేమేమి ఉన్నవి? అవి యే పరిస్థితిలో వున్నవి? (బి) గ్రామంలో యింకా యేయితర పరిశ్రమల నభివృద్ధిచేయొచ్చు?

11. అంగడి:-(ఏ) గ్రామానికెంత దూరంలో మార్కెట్టువుంది? (బి) మామూలు రహదారి సాధనము లేమి? (సి) వర్షాకాలంలో బళ్ళమీద వస్తువులను అంగడికి చేర్చడానికి వీలున్నదా?

12. రహదారి, రాక, పోకల సౌకర్యాలు:— (ఏ) దగ్గిర రైల్వే స్టేషన్, ట్రంకురోడ్డు ఎంత దూరంలో వున్నవి? (బి) దగ్గిర పట్టణానికి వెళ్ళే రోడ్డెంత దూరంలో వున్నది? (సి) పోస్టాఫీసు వూరికెంతదూరంలో వున్నది? వారాని కొకసారి క్రమంగా టపావస్తుందా?

13. పశువులు:-గ్రామముయొక్క పశు సంపద ఎంత? (బి) సహకార పద్ధతిమీదపాల అమ్మకం ప్రారంభం చేయవచ్చునా? (సి) పశువ్యాధి నివారణకుగల వైద్యపు ఏర్పాట్లేవి? (డి) గ్రామంలో ఆబోతువున్నదా?

14. ఖర్చు:-(ఏ) పండగలు. (బి) సాంఘికాచార కార్యకలాపాలు. (సి) జూదం. (డి) సినిమా. (ఇ) ఇతర దురలవాట్లకు ప్రతిగ్రామస్థు డెంత ఖర్చుపెడతాడు?

15. గ్రామాధికార్లు:-(ఏ) గ్రామ మునసబు, [పటేల్, మల్ గుజార్, పట్వారీ, సాహుకార్లు] ఎవరు? (బి) రైతులతో వారి సంబంధాలు చక్కగా వున్నవా? (సి) గ్రామపునర్నిర్మాణోద్యమాలంటే వారికి సానుభూతి ఉన్నదా?

16. ఋణగ్రస్తత, కో ఆపరేటివ్ సొసైటీలు:- (ఎ) ఋణపరిమితి ఎంత? అమలులో వున్న వడ్డీ రేటెంత? (బి) గ్రామంలో సహకార పరపతి సంఘం ఏదైనా కలదా? (సి) బహుళ కార్యనిర్వహణంచేసే సహకార పరపతి సంఘస్థాపనకు గ్రామంలో అవకాశమున్నదా?

17. యుద్ధకాలపు కష్టాలు:-(ఎ) యుద్ధంవల్ల గ్రామస్థులకు కలిగిన కష్టములేమి? కిరసనాయిలు, పంచదారం, యుద్ధనిధి యుద్ధఋణాలు, ధాన్యసేకరణ మొదలైన వానిలోగల యిబ్బందులు. (బి) ఏటినిగూర్చి గ్రామస్థుల ఆరోపణలేమి?

18. సాంఘిక, వైజ్ఞానిక కార్యక్రమం:- (ఎ) వార్తాపత్రికలు మాసపత్రికలు రావడానికేదైన ఏర్పాట్లుగలవా? (బి) పుస్తకాలయమేదైన గలదా? (సి) భజనమండలి ఏదైన కలదా? (డి) ఇంకా ఏదైన సాంఘిక, రాజకీయ, వైజ్ఞానిక కార్యక్రమం గ్రామంలో కలదా?

19. అభివృద్ధికి సూచనలు:-గ్రామంలో సాంఘిక ఆర్థిక సౌభాగ్యం కలిగావడానికి నీవుచేసే సూచనలేమి?

20. ఇతర విషయాలు:-ఈ ప్రశ్నావళిలో చేర్చబడని ఏ యితర సంగతులైనా వున్నాసరే?